కుష్ఠు సమస్తమే వ్యాధులకు
మొదటిసెలలోనే 40% నివారణ!
బాల్లికి కూడ గ్యారంటీ!!!
మాలెప్సిన్ అమోఘఔషధం
వివరములకు:- గుంధే రఘురామ గుప్త,
అమర జ్యోతి ఫార్మాక్స్,
మార్కాపురము, - కర్నూలు జిల్లా.

Regd. No. M 1118

సంపుటం 46 సంచిక 175

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

మంగళవారం 22-9-1959

THE ANDHRA PATRIKA - MADRAS

6 పుటలు 7 నయాపైసలు

1895 నుంచి
నిర్దుష్టమైన వజ్రములకొరకు
సురాజ్‌మల్స్
313, ESPLANADE, MADRAS-1

పొగాకు ఎగుమతి కోటాలు: ప్రభుత్వ వ్యాపారసంస్థ పక్షపాతం

గుంటూరు మహాసభలో రాష్ట్ర వ్యవసాయ మంత్రి విమర్శ

మార్కెటింగ్ సంఘాల సలహాపై వ్యాపారం సాగాలని సూచన

నాటు పొగాకు 100 లక్షల పౌండ్లనూ కేంద్రమే కొనాలని తిమ్మారెడ్డి అభ్యర్థన

గుంటూరు, సెప్టెంబరు 21: "కేంద్ర వాణిజ్య పారిశ్రామిక శాఖకు చెందిన శ్రీ కె. బి. లాల్ తగు హామీలు ఇచ్చివున్నప్పటికీ ప్రభుత్వ వ్యాపార నిర్వహణ సంస్థ పొగాకు ఎగుమతి కోటాల నిర్ణయంలో అన్యాయమైన, విచక్షణ పూర్వకమైన పద్ధతిని అవలంబిస్తూ వున్నందుకు వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డి విచారం ప్రకటించారు.

నేడిక్కడ జరిగిన పొగాకు ఉత్పత్తిదారుల మహాసభకు శ్రీ తిమ్మారెడ్డి అధ్యక్షత వహిస్తూ "ఉత్పత్తిదారులపక్షాన వ్యాపారస్థుల వద్ద ఉన్న నికరం కోటాలు బట్టి, ఎగ్జిక్యూటివ్ అధికారులతోను, మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులతోను, అడ్వాన్సుతోను సంప్రతించి ఎగుమతి కోటాలు నిర్ణయించవలసిందని శ్రీ కె. బి. లాల్ చెప్పివున్నారు. అయినప్పటికీ కోటాల నిర్ణయంలో విచక్షణ కొనసాగుతుండటం శోచనీయం" అన్నారు.

మార్కెటింగ్ కమిటీ భవనంలో ఈ మహాసభ జరిగింది. మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు శ్రీ వీరారెడ్డిగారు కేంద్ర వాణిజ్యపారిశ్రామిక శాఖ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి వ్యాసతి పత్రం సమర్పిస్తూ దేశానికి అయనచేసిన సేవను ఉద్ఘాటించారు. పొగాకు రైతు ఇబ్బందులను ఆయన వివరించారు. రైతుల ఋణబాధలు నివారించేందుకు 3,50,000 రూపాయిల మేరకు పత్రాక్కాయితాలు సంగూరుచెయ్యవలసిందని, జాగ్రత్తగా భద్రపరచదగినవి సరకులలో ఒకటిగా పొగాకును పేర్కొనవలసిందని, శీతలస్థలంలో నయితం పొగాకును భద్రపరచేందుకు సౌకర్యాలు కలిగించవలసిందని, సరసమైన ధరలు లభించడానికి వీలుగా విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయవలసిందని కోరారు.

విశిష్టమయిన, నిర్దిష్టమైన కార్యవిధానం ప్రకారం పంటలు పండించేందుకు వీలుగా గుండె దళిదిశాలలో అవసరాలు తెలుసుకొనివుండడం అవసరమని శ్రీ వీరారెడ్డిగారు పేర్కొన్నారు. విదేశాలకు ఎగుమతులు వృద్ధి చెయ్యడానికి గల అవకాశాలను కూడా పరిశోధించాలన్నారు.

పొగాకు ఉత్పత్తిదారుల తరఫున ఒక విజ్ఞాపనపత్రాన్ని కేంద్రమంత్రికి అందజేశారు. అందులో క్రిందివిధంగా వుంది:

"1956-57 లో 10,22,000 ఎకరాల ప్రాంతంలో పొగాకు పండించారు. దాదాపు 6850 లక్షల పౌండ్ల పొగాకు పండింది. సగటున ఎకరానికి 671 పౌండ్ల పొగాకు పండిందన్నమాట. వర్జీనియా పొగాకు అందులో నూటికి 95 వంతుల చొప్పున పండింది.

పొగాకు కొద్ది కాలపు వాణిజ్యపంట. వేలకొలది పనివారలకు జీవనం చూపుతున్నది. వ్యవసాయానికి ఇచ్చులు చూడబోతే, అమ్మకం ఘటనలకు వర్జీనియా పొగాకుకయితే ఎకరానికి 600 రూపాయలు. దేశవాళీ పొగాకుకైతే 250 రూపాయలు అవుతవి.

పొగాకు కోసేతరుణంలో అయితే పొగాకు ధర చాలా తక్కువగా ఉంటుంది. అయినా పడ్డీవ్యాపారులు అకిలు తీర్చడానికి, తక్షణ జీవితావసరాలు సాగించేందుకోడానికి రైతులు తక్కువధరకే పంటలు అమ్ముకోవలసి వస్తున్నది.

కోసిడీకాలో పొగాకు ఉత్పత్తిదారులు న్యాయమైన ధరలు ఎలా సంపాదించుకోవ గలుగుతున్నారో ఈ సందర్భంలో గమనార్హం. ఈ విషయమై కామన్‌వెల్త్ రాజ్యాలమహాసభలో భారత ప్రభుత్వం వారు ప్రస్తావించటం ఎంతైనా అవసరం.

పొగాకు దిగుమతి చేసుకొనే దేశాలతో వాటికి అనుకూలమైన కోటాలు గుంచి, ధరలుగురించి ద్వైపాక్షిక ఒడంబడికలు చేసుకోవడం అవసరం. సంయుక్త రాష్ట్రాలు తరగతి పొగాకు ఎగుమతి చెయ్యడానికి చైనా, రష్యా, ఇండొనీషియా, ఇతర తూర్పు యూరోపియన్ రాజ్యాలతో కూడా ఇటువంటి ఒడంబడికలే చేసుకోవడం వాంఛనీయం.

ప్రభుత్వసూచనాపత్రి వ్యవసాయ సలహా సంఘాన్ని కూడా నియమించాలి. పొగాకు వ్యాపారానికి సంబంధించిన అన్నితరగతుల వారికి అందులో స్థానం వుండాలి. పెద్దకొనుగోలుదార్లు అవసరాలకు వీలుగా రైతులే తమపంట తరగతులను నిర్ణయించాలి. పంట తరగతులను నిర్ణయించేందుకుగాను ఉత్పత్తిదారుల సహకారసంఘాలను నియమించాలి.

రైతులు బదువుకొన్నవారు కౌలుదుమ ఎక్సయిజ్ నిబంధనలు వారికి చాలా ఇబ్బందులు కలిగిస్తున్నవి. ఆ సరళులను సడలించాలి. ఇప్పటివున్న నిబంధనలప్రకారం రైతులు తోలెడిన్న భాతాలు వ్రాయడం, పొగాకు కూర్చిరానుకు లైసెన్సులు తెచ్చుకోవడం, సెక్యూరిటీలు సంపాదించడం చాలా కష్టంగావుంది. హామీలు పొగాట్టుపనే ప్రమాదాన్నికూడా రైతులు ఎదుర్కొనవలసి వస్తున్నది.

పొగాకు వాణిజ్యంలో ప్రముఖ స్థానం

ప్రపంచంలో పొగాకు మార్కెట్లో అమెరికా చైనాల తరువాతి భారతదేశానిది అగ్రస్థానమనీ, పొగాకు మీద ఎక్సయిజు సుంకం రూపంలో ప్రభుత్వానికి పాలుకు సుమారు రు 44 కోట్లదాకా ఆదాయం వస్తోందనీ డిప్యూటీ వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి అసెంబ్లీలో సమాధానంలో వివరించారు. ఇంకా ఇట్లా అన్నారు: పొగాకు వాణిజ్యంవల్ల పాలుకు రు 12 కోట్ల విదేశీద్రవ్యం భారతదేశానికి వస్తోంది. దేశం మొత్తంమీద ఉత్పత్తి అయ్యేపొగాకులో నూటికి 40 వంతుల దాకా ఆంధ్రలో ఉత్పత్తి అవుతుంది. దేశంలో ఉత్పత్తి అయ్యేమొత్తం వర్జీనియా పొగాకులో నూటికి 95 వంతులు ఆంధ్రలో ఉత్పత్తి అవుతోంది—దీని మీద ఎక్సయిజు సుంకం రూపంలో ప్రభుత్వానికి సుమారు రు 15 కోట్లు వస్తోందిరు 9 కోట్ల విదేశీద్రవ్యం సంపాదిస్తున్నాము."

"పొగాకుఉత్పత్తిలో చాలా ఇబ్బందులూ ఇరుకులూ ఉంటవి. చాలా పెట్టుబడికావాలి. పొగాకు ఉత్పత్తిదారుల జీవితం తిరుగుగా వడ్డీవ్యాపారస్థుల చేతులలోకి పోతూంటుంది. తియ్యరైతు పరుకు కాకుండా కొద్ది వారాలపాటు నిలచిఉన్నా ఉత్పత్తిదారుల ఇబ్బందులు తీలకుమించినభారంగా పరిణమిస్తవి."

"వడ్డీ వ్యాపారస్థులనుంచి ఉత్పత్తిదారులను కాపాడి తక్కువ వడ్డీకి పెట్టుబడి లభింపచేయడానికి వీలుగా రు 2000 కు మించకుండా ఎకరానికి రు 200 చొప్పున వర్జీనియా పొగాకు ఉత్పత్తిదారులకు బయానా అప్పులుగా పెట్టిఇప్పించే యేర్పాటు చేయవలసివచ్చింది. కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాము. అయితే, ఇదివరకు ఎన్నడూ ఊహించనంత ఎక్కువ పొగాకు అమ్మకంకాకుండా ఈ యేడు నిలిచిపోయినందున తక్కువ బిడుతాలవంటి కొన్ని అదనపు సహాయాలు అవసరమైనవి. కనుక మొదట ఇంగుకు కేటాయించిన రు 2 కోట్లూ కాక ఇంకో రు 50 లక్షలు కేటాయించవలసివచ్చింది గా కోరుతూ కేంద్రప్రభుత్వానికి వేరే విజ్ఞప్తి పంపిస్తున్నాము. మామూలుగా దేశంలో ఉత్పత్తిఅయ్యే 5 కోట్ల పౌండ్ల నాటు పొగాకు అంతా దేశంలోనే వినియోగమవుతోంది. మరి ఈ యేడు నాటుపొగాకు ఉత్పత్తి 8 కోట్ల పౌండ్లదాకా పెరిగినది. ఇందులో ఇంతవరకూ మూడున్నర కోట్ల పౌండ్ల నాటుపొగాకుమాత్రమే

(4 వ పేజీ చూడుడు)

చెట్టుకొమ్మలపై స్త్రీ ప్రసవం

మూడర్, సెప్టెంబర్ 20: తపతి వరదలమూలంగా చెట్టుకొమ్మలపై ప్రాణాలు గుప్పిట పట్టి నివసిస్తున్న ఒక నిండు చూలాలు అక్కడే ప్రసవించిన ఉదంతం నేడిక్కడ తెలియవచ్చింది.

రణథేర్ పట్టణ సమీపంలో ఆమె కుటుంబంతో పాటు నివసిస్తున్నదట. వరదల పుణ్యమా అని మానుపై ప్రాణమూలాలు కాపాడుకోవలసివచ్చింది. మంచంలా పనికివచ్చే ఏర్పాట్లు చెట్టుపై చేశారు. క్రిందటి గురువారమే ఆ నిండుచూలాలు చెట్టుపై శిశువును కన్నది. వరద ఘోషలో పసిగుడ్డు ఆక్రందన కలిసిపోయింది.



రాజమండ్రిలో వరద వీభత్సం: తుమ్మలాపలెం నుంచి ప్రజలను పడవలలో ఒడ్డుకు చేరుస్తున్న దృశ్యం.

'పరిశ్రమలవల్ల వచ్చే రాబడికి కూడా గరిష్ఠ పరిమితి అవసరం'

ముఖ్యమంత్రి భావం: రైతులకు న్యాయం జరిగేట్లు చూస్తానని హామీ

కర్నూలు, సెప్టెంబరు 20: ఇక్కడికి 36 మైళ్ళదూరంలో సిమెంట్‌నగర్‌లో పాణ్యం సిమెంట్ పరిశ్రమ ప్రారంభోత్సవసభకు అధ్యక్షతవహిస్తూ, వ్యవసాయాదాయానికి గరిష్ఠ పరిమాణం నిర్ణయించడంతోపాటు పరిశ్రమలవల్ల వచ్చే ఆదాయానికికూడా గరిష్ఠ ప్రమాణం నిర్ణయించడం సమంజసంగా ఉంటుందనడంద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భూస్థితి గరిష్ఠ ప్రమాణ నిర్ణయవిధానానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కొత్తప్రాముఖ్యాన్ని తీసుకువచ్చారు.

ఈ ఫ్యాక్టరీకి కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రారంభోత్సవం చేశారు. దేశముల్లో పరిశ్రమలు క్రమంగా పెంపొందుతున్నందుకు సంతోషం ప్రకటించారు. అటు కేంద్రంలోనూ, యిటు రాష్ట్రాలలోనూ కూడా సత్వర ఆర్థికాభ్యున్నతి కృషి జరుగుతున్నా పదేపదే ప్రతిపక్షాలవారు విమర్శిస్తూండడం వింతగా ఉన్నదన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇట్లా అన్నారు: "వ్యవసాయాదాయానికి గరిష్ఠ ప్రమాణం నిర్ణయించినప్పుడే పరిశ్రమలలో వచ్చే ఆదాయానికికూడా గరిష్ఠ ప్రమాణం నిర్ణయించడం సమంజసంగా ఉంటుంది. వ్యవసాయాదాయానికి గరిష్ఠ ప్రమాణం నిర్ణయించే సంగతి ఆలోచిస్తూ పరిశ్రమల యజమానులు విపరీతంగా సిరిసంపదలను సంపాదించుతూంటే చూస్తూ ఊరుకోవడం న్యాయమేమో ఆలోచించడం అవసరం. కనుకనే పరిశ్రమలవల్ల వచ్చే ఆదాయానికి కూడా గరిష్ఠప్రమాణం నిర్ణయించడం అవసరమన్నా వ్యక్తిగతాభిప్రాయానికి కాంగ్రెసు కార్యవర్గానికి తెలియజేశాను. ఇక్కడికి వచ్చిన పత్రికల విలేఖరులు నా యీ మాటలను తమ తమ పత్రికల్లో ప్రచురిస్తారనినాకు తెలుసు.

నా యీమాటలు దేశంలో అందరూ విశాలమైన నా అభిలాష. 30 ఎకరాల కంటె ఎక్కువ భూమి ఎవరికీ ఉండరాదనినిర్ణయించితేయా 30ఎకరాలు ఉంటే ఆసామి ఇన్ని ఎకరాలు పనులకోసం వలసి వస్తుంది. వారిని మాత్రం కొంత ఆదాయం తగ్గించుకో వలసినదిగా కోరి పరిశ్రమల యజమానులు మాత్రం విపరీతంగా డబ్బు సంపాదించే వీలు ఉండనివ్వడం న్యాయమేమో పరిశీలించవలసినదిగా నేను గట్టిగా అడుగుతున్నాను. రైతు కుటుంబాలలో—రైతూ, అతని భార్యా పిల్లలూ—అందరూ పనిచేస్తారు. అయినా వారికి వచ్చే ఆదాయం బతకడానికి చాలదు. ఇటువంటి పరిస్థితులలో పరిశ్రమల యజమానులు మాత్రం విపరీతంగా లాభాలు సంపాదించడం సమంజసమా? ఈ విషయంలో న్యాయం కోసం నేను కృషి చేస్తాను. ఇట్లా మాట్లాడుతూ కనుకనే శ్రీ సంజీవరెడ్డి కుండ బద్దలు పేసినట్లు మాటాడేమనిషి అని ఇంతకుముందు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిగారు అనివుంటారు."

విశాఖలో యుద్ధ నౌకలకు స్థావరం

వైస్ అడ్మిరల్ రామదాస్ కటారి వెల్లడి

ఎర్నాకులం, సెప్టెంబరు 20: భారత నౌకాబలం కొత్తగా సంపాదించిన నౌకలలో కొన్నిటికి కొచ్చిన్, విశాఖపట్నాలవద్ద స్థావరం ఏర్పాటుచేసే అవకాశాన్ని గురించి పరిశీలిస్తున్నామని భారత నౌకాబలాధిపతి వైస్ అడ్మిరల్ రామదాస్ కటారి నేడిక్కడ వెల్లడించారు. కొత్తగా సంపాయించిన అనేక నౌకలు త్వరలో భారత నౌకాబలంలో చేరనున్నందువల్ల, బొంబాయివద్దగల నౌకా స్థావరంలో వీటికి అవకాశం లేనందువల్ల ఈ అంశాన్ని విధిగా ఆలోచించవలసి ఉంటుందని వీరన్నారు.

కేరళలో ప్రజాస్వామ్యపక్షాలఐక్యత

కర్నూలు, సెప్టెంబరు 21: కేరళలో ప్రజాస్వామిక పక్షాల మధ్య ఇప్పుడు పుడిరినఐక్యత మంచిభవిష్యత్తులను ఇస్తుందని ఆశిస్తున్నామని కేంద్ర ప్రభుత్వ వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు. కేరళలో వారు ఇటీవల పర్యటించి వచ్చారు. నిన్న సాయంకాలం పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ లాల్ బహదూర్ ఇంకా ఇట్లా అన్నారు: "కేరళలో ప్రజాస్వామికపక్షాలు ఒ పరీక్షను ఎదుర్కొంటున్నవి. రెండున్నర సంవత్సరాలు పరిపాలనలో కమ్యూనిస్టు ప్రభుత్వం కేరళ ప్రజల అభిలాషకు విభిన్నంగా వ్యవహరించినందున ప్రజలు కూడా ఆ ప్రభుత్వాన్ని వ్యతిరేకించారు."

సికింద్రాబాద్ కార్పొరేషన్ సమావేశం

హైదరాబాద్, సెప్టెంబరు 21: సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ 24 వ తేదీ సాయంత్రం 4 గంటలకు కార్పొరేషన్ హాల్లో సమావేశమవుతుంది.

'చైనాకు భయపడటంగాని ప్రాధేయపడటంగాని జరగదు'

పెకింగ్ దురాక్రమణ అధ్యాయం ఇక సమాప్తం కావచ్చని మీనన్ ఆశాభావం

న్యూయార్కు, సెప్టెంబరు 21: చైనా సేనలు భారత దేశ సరిహద్దులలోకి చొరబడటాన్ని ఆహ్వానానికి అంకురార్పణగా భారతదేశం భావించటం లేదని శ్రీ వి. కె. కృష్ణ మీనన్ నిన్నరాత్రి ఇక్కడ అన్నారు.

టెలివిజన్ పత్రికాగోష్ఠిలో భారత రక్షణ మంత్రి, ఈ విషయమై అడిగిన వివిధ ప్రశ్నలకు ప్రత్యుత్తరంగా, ఇంకా ఇట్లా అన్నారు:

ఇది చాలా చింతించదగిన విషయం. ఇందువల్ల కూడుగాని, ప్రపంచానికి గానీ మేలు ఏమీ జరగలేదు. ఈ అధ్యాయం వేగమే ముగిసిపోగలదని నేను ఆశిస్తున్నాను.

ఈ సరిహద్దు సంఘటనలను పురస్కరించుకొని యుద్ధోన్మాదం రేకెత్తించటం మాకు కిట్టదు. అయితే మేము బెదిరింపులకు అదిరిపోవటంగాని అడియేన్ దాసనవటంగానీ ఎన్నటికీ జరగదు. ఇతర దేశాలనుంచి సైనిక సహాయం స్వీకరించే సంగతి కూడా ఇప్పుడేమీ లేదు.

మా సరిహద్దు ప్రాంతాలలో జరిగే సంఘటనలను సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవాలని మా వుద్దేశం.

టిబెట్టు విషయం

ఆరగంటసేపు జరిగిన ఈ గోష్ఠిలో ఈ విషయానికి, టిబెట్టు మా సంబంధించిన ప్రశ్నలే వచ్చాయి. టిబెట్టు విషయంలో శ్రీ మీనన్ ఇట్లా అన్నారు: చైనాసేనలు మా దేశంలోకి రావటంగురించి మేము ఆసక్తిగా చేసేది కోచనియమైనట్టిది. దానిని గురించి మా అభిప్రాయాలు మాకు వున్నాయి. కాబట్టే మేము టిబెట్టును చైనా రాజ్యంలో భాగంగా ఎంచుతాము. దలైలామా విజ్ఞాపనను సమితి ముందు పెట్టేందుకు మేము సంకోచించటానికి గల అనేక కారణాలలో ఇది కూడా ఒకటి కాదే, ఒక సమస్యను సమితిలో చర్చించితేఅంగీకారమల్ల ఏనో ఒక మేలుజరగాలి. అది జరగదని తెలిసినప్పుడు ఆ సమస్యను చర్చకు తీసుకురావటం మంచిది కాదు. మా సంకోచానికి ఇది కూడా ఒక కారణం.

భారతదేశంలో విభేదాలను పరిష్కరించుకోవలసింది గా పోలియట్ ప్రధాని కృశ్చేవ్ చైనా పాలకులను ఒత్తిడి చేయవచ్చునని మీరు అనుకుంటున్నారా అని అడగగా, 'సమన్యవర్తిత్వం జరుపుతామని మాతో ఎవరూ అనలేదు,' అని శ్రీ మీనన్ అన్నారు.

'ఈ సమస్యను పరిష్కరించుకోవటానికి పెకింగ్ బ్రహ్మేందుకు సౌహార్దపూర్వకంగా, అని ఒకరు అడిగారు. దానికి శ్రీ మీనన్ ఇట్లా సమాధానమిచ్చారు: శాంతియుత పరిష్కారానికి అడ్డుకట్టలే ముఖ్యం అయేటట్లయితే శ్రీ నెహ్రూ అందుకు నిరాకరించరు. కాని మా ప్రధానమంత్రి శాంతివియాచిస్తూ ఎక్కడికీ వెళ్ళటంలేదు. ఈ తగాదాకు ఇద్దరు కక్షిదారులు వున్నారు- చైనా వారూ, మేమూ. అసలు చైనాప్రభుత్వం సంప్రతింపులకు సమర్థిస్తుందా, అని ఎట్లాజరగాలీ అన్నది మేము ముందు తేల్చుకోవాల్సి వుంది. మేము అనవసరంగా ధాంధూంలు చేయము. ఆదేవిధంగా తిరస్కారిచేదీలేదు.

'శ్రీ కృశ్చేవ్ ఢిల్లీకాకుండా మీకు ఇష్టమేనా?' అని ఒకప్రశ్న వచ్చింది. దానికి శ్రీ మీనన్ ఇట్లా ప్రత్యుత్తరమిచ్చారు: శ్రీ కృశ్చేవ్‌గానీ, ఢిల్లీ రాదలిచి మరెవ్వరు గానీ ఢిల్లీకిరావలసి మా ప్రభుత్వానికి ఎప్పుడూ ఇష్టమే.

భారతచైనాల సరిహద్దు పరిస్థితిపై రవ్వన్ టోపీ వార్తాసంస్థ చేసిన ప్రకటనలనుగురించి చెబుతూ శ్రీ మీనన్ ఇట్లా అన్నారు: 'రష్యాలో విప్లవం జరిగినతర్వాత సోవియట్ ప్రభుత్వం కమ్యూనిస్టులూ, తదితరులూ అయిన కక్షిదారులమధ్య శాంతియుత పరిష్కారంగురించి మాట్లాడటం ఇదే మొదటిసారి.

చైనా తరపున వకాలత్

చైనాకు సమితిలో స్థానమివ్వాలని భారతదేశం మళ్ళీ ఎందుకు అడుగుతున్నదికి? అని ఒకరు ప్రశ్నించారు. శ్రీ మీనన్ ఇట్లా జవాబు చెప్పారు: ఈప్రపంచ సంస్థలలో చైనా వుండటం అత్యావశ్యకం. ఉదాహరణకు ఆయుధ విసర్జన విషయమే తీసుకోండి. దీనిని గురించి ఆలోచించేటప్పుడు అంతపెద్ద దేశం ఇక్కడ లేకపోతే ఎట్లా?

పోతే, భారతదేస వ్యాప్త దృష్టితో చూసినాకూడా విస్తారమైన జనాభా కలిగి, ఆర్థికంగా కీలకంగా ఉన్నదేశం ఒకటి మా పొరుగున వుంటూ, దానికి ప్రపంచరాజ్యాల కూటమిలో స్థానం లేకపోవటం మాకు ఇష్టంలేదు.

ఈ సమస్యను ఇక్కడ తీసుకురావటంలో, మా, మా సరిహద్దు సంఘటనలవల్ల మా విధానంలో వచ్చిన ప్రధానమయిన మార్పుఏమీలేదు. గురాక్రమణ జరిపినదానికి కారణం చెప్పి ఒక దేశానికి సమితిలో స్థానం నిరాకరించటానికి వీలులేదు. ఆవిధంగా చూసేటట్లయితే చాలా దేశాలకు ఇక్కడ స్థానాలు వుండవు.

శ్రీ కృశ్చేవ్ సమితి సర్వ ప్రతినిధి సభలో చేసిన సంపూర్ణ అస్త్రసన్యాస సూచన గురించి ఏమంటారని అడుగగా, ఈగోష్ఠి జరిగి రెండు నిమిషాలలో దానిపై తామేమీ చెప్పజాలరనీ, అయితే పోరులేని ప్రపంచం అందరూ ఆకాంక్షించే దనీ శ్రీ కృష్ణమీనన్ అన్నారు.

చక్కెర బయటికి పోకుండా రాజధానిలో పోలీస్ నిఘా

కొన్ని లారీల స్వాధీనం

హైదరాబాద్, సెప్టెంబరు 21: ధరలుఎక్కువగావున్న ఇరుగు పొరుగు ప్రాంతాలకు పంచదార రవాణాను అరికట్టే నిమిత్తం పోలీసులు, రెవిన్యూ ఉద్యోగులు జంటనగరాల చుట్టూ గట్టి నిఘా ఏర్పాటుచేశారు.

పంచదార తీసుకొని వెడుతూవున్న కొన్ని లారీలను పట్టుకొని వారిపై చర్య నడుపుతున్నారు.

ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నిన్న జంటనగరాల్లో పంచదార కరవుకు కారణం సరుకు లేకపోవడం కాదని అన్నారు. సగటున 12 లేల బస్తాలు కావలసి వుండగా 16 వేల బస్తాలు సరఫరా అవుతున్నాయనీ, ఎక్కువగా వస్తుయి అయినా సరుకు ఎద్దడిగా వుండటానికి వర్తకుల అక్రమలాభాపేక్షయే కారణమని అన్నారు.

పంచదార కంట్రోలు ధరకు 1-06 లు కాగా దేశం రు 1-50 లకు అమ్ముతున్నారు. ఈ ధరకుకూడా నగరంలో తిట్టు ప్రాంతాలలో సరుకు లభించటం లేదు. పరిస్థితులు మామూలు స్థితిలోకి రావటానికి కఠినంగా వ్యవహరించక తప్పదు. ఇందుకు ప్రజల సహకారం పూర్తిగావుండాలి అనికూడా ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

కలెక్టరు అనుమతిలేకుండా హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలకుండి పంచదారను రవాణాచేయకూడదని రవాణాకంపెనీలను, లారీ యజమానులను ఆదేశించాని ఆంధ్రప్రదేశ్ చిల్లరధాన్యం వర్తకుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. సప్త ఒకనూచన చేశారు.

ఎక్కువగా సరుకు రవాణాచేసే వర్తకులు కృత్రిమంగా ఈ ఎద్దడిని సృష్టిస్తున్నారనీ బిల్‌కుఖ్ నగర్ ఆక్సిడెంట్ వద్ద ఇటీవల పోలీసులు ఒక లారీనుంచి 21 బస్తాల పంచదారను పట్టుకున్నట్లు శ్రీ గుప్త తెలియజేశారు.

పశ్చిమ కనుమలలో మరుగుజ్జు మానవులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: భారత దేశపు పశ్చిమ కనుమలలో త్రిమూర్తి తూర్పుదిశను వున్న కొండప్రాంతాలలో ఇంతవరకు ఎవ్వరికీ ఆచూకీ తెలియని మరుగుజ్జు మానవుల తెగ కలదని తెలియవచ్చింది. వీరు మూడు అడుగులఎత్తు వున్నారట! మరుగుజ్జులంగా కాగవచ్చినా, బాగు దృఢకాయులుగా బలంగా వున్నారట! శరీరమంతా రోమాలతో నిండివుందట. దిగంబరులుగా వీరు సంచరిస్తూ వుంటారట.

ఆదివాసుల సంఘం అధ్యక్షులు, అతని అనుచరులు ఈ మధ్యను ఈ కొండప్రాంతాలలో తిరుగుతూ వుండగా వీరు కనబడ్డారట.

కొండకుహరాలలో నివాసం వుండే ఈ మరుగుజ్జులు, పోదర మానవులు కంటబడగానే పారిపోతారట. వీరి భాష పశ్చిమ కనుమలలోని దిగువ ప్రాంతాలవారికి కూడా అర్థంకాదట! బాణాలు, విల్లంబులు ధరించిన వీరు దాదాపు 30 మంది వరకు ఇక్కడి వున్నారట. (వాషింగ్)

మేలాలో త్రొక్కిడివల్ల 49 మంది దుర్మరణం

రాజ్‌కోట్, సెప్టెంబర్ 20: అమ్రేలీజిల్లా జినాకా గ్రామంలో ఒక మేలాలో జనం త్రొక్కిడిలో 49 మంది దుర్మరణం పాలైనారని, 29 మంది గాయపడినారని తెలుస్తున్నది.

క్షతగాత్రులనుఆస్పత్రిలోచేర్చారు, ముగ్గురికి మరీ బలమైన గాయాలు తగిలినవి.

వజ్జన్‌బాబరక్షేవీ బాబ అనే 17 సంవత్సరాల యువతి జినాకా గ్రామంలో అనేక మహాత్మ్యాలు చేస్తున్నట్లు ప్రజలు విశ్వసిస్తున్నారు. భవానీదేవత ఆమె మూర్తీభవించినట్లు చుట్టుపట్ల గ్రామాల ప్రజలందరూ విశ్వసిస్తున్నారు. భవానీదేవీ పూనిన సమయంలో ఆమె అనేక మహాత్మ్యాలు చేసేదని ప్రతీతి. పౌర్ణమి మూడవ రోజున ఆమె పూర్వాంగంటె చాలా కొప్ప విచిత్రాలు చేయుచున్నదని ప్రచారం జరుగగా చుట్టుపట్ల గ్రామాలనుంచి జనం వేలం వెర్రిగా వచ్చారు. 50 వేలమందికి అయినా వచ్చివుంటారని అధికారులే అంచనా వేశారు. వారు ఆమెను చూడవలెనే ఆసక్తితో వెళ్ళిగా త్రొక్కిడి ఎక్కువైనది. గుంపులోపడి నలిగిన 49 మంది అక్కడికక్కడే మరణించారు.

వజ్జన్‌బా చేసిన మహిమలు గురించి ఇంకా తెలియలేదు. ఆమెను చూచేందుకు రూపాయన్నపరకు టిక్కెట్టు పెట్టినారట. గ్రామంలో అప్పటికప్పుడే టీగుకాణాలు వెలసినవి. వ్యాపారస్థులు పండుగ సంపు సంపు దని ప్రచారం జరుగగా చుట్టుపట్ల కొన్నారు.

ఆదిలాబాద్ జిల్లా వరదలు

23 గ్రామాలకు దెబ్బ: కొంత జననష్టం

హైదరాబాదు, సెప్టెంబరు 21:— ఆదిలాబాదు జిల్లాలోని ఆదిలాబాద్, చిన్నూరు తాలూకాలకు చెందిన 23 గ్రామాలు ఇటీవల వచ్చిన వరదలతో దెబ్బ తిన్నట్లు తెలియవచ్చింది. నిరాశ్రయులయిన వారికి ఆర్థిక సహాయం పంపిణీ చేయవలసిందని శాసన మండలి సభ్యుడు శ్రీ బి. గంగారాం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వరదప్రమాదంలో కొంతకు కనుపించకుండా పోయినట్లు కూడా వీరు తెలియజేస్తున్నారు.

శ్రీ బాలాజీ యాత్రా స్పెషల్ సర్వీసు

4-10-1959 వ తేదీ శుక్రవారమునుండి ఉత్తరదిశ యాత్ర బయలుదేరును.

దీపావళికి కాశీలో గంగా స్నానము

2-11-1959 వ తేదీన మరొక స్పెషల్ బయలుదేరును.

7-11-1959 వ తేదీన తిరుపతినుండి దక్షిణదిశయాత్ర బయలుదేరును.

కార్తీక దీపమునకు తిరువన్నామలైలో యుండును.

వగైరా:-10 సీట్లు కొనువారు ఒక సర్వెంటును ఫ్రీగా తీసుకొని రావచ్చును.

అన్ని వివరములకు: కే. మునిరెడ్డి. (ల్యాండులార్డు)

టెలిగ్రామ్: "బాలాజీ" | 99, పార్లవీధి తిరుపతి, | టెలిఫోన్ నెం. 4.

దక్షిణ రైల్వే

నోటీసు

దసరా, దీపావళి, క్రిస్టమస్ సెలవులకు తగ్గింపు తిరుగు ప్రయాణపు టిక్కెట్లు.

రాబోవు దసరా, దీపావళి, క్రిస్టమస్ సెలవులకు I, II, III తరగతులకు యీ క్రింది పరతులకు లోబడి, తగ్గింపు రేట్ల తిరుగు ప్రయాణపు టిక్కెట్లు 1½ సింగిల్ జర్నీ రేట్లకు జారీచేయబడును.

(i) రెండు స్టేషనుల మధ్య ఛార్జి చేయదగు దూరము కనీసము 150 మైళ్ళు వున్నయెడల తిరుగు ప్రయాణము టిక్కెట్లు ఇవ్వబడును.

(ii) తిరుగు ప్రయాణములో మార్గమధ్యమందుఆగకూడదు. తొలి ప్రయాణములోనే, సాధారణ నిబంధనలకు లోబడి సింగిల్ టిక్కెట్టు ప్రయాణీకుల వలె మధ్య మార్గంలో ఆగవచ్చును.

(iii) ప్రయాణీకులు తమ తిరుగు ప్రయాణము అర్ధటిక్కెట్లమీద ప్రయాణము ప్రారంభించు స్టేషన్ బుకింగ్ ఆఫీసులోగాని లేక గేటువద్ద నుండు టిక్కెట్టు కలెక్టరువద్దగాని తిరుగు ప్రయాణపు తేదీ నమోదు చేయించవలెను. లేదా ప్రయాణీకులే సిరాతోగాని, చెరుపు పీలుగాని పెన్సిలు గుర్తుతోగాని ప్రయాణము తేదీ గుర్తు పెట్టవలెను.

అట్లు తేదీ నమోదుపర్చని తిరుగు ప్రయాణపు అర్ధటిక్కెట్టు గల ప్రయాణీకులు, టిక్కెట్టు లేని ప్రయాణీకులుగా భావింపబడి, యీ క్రింది విధముగా ఛార్జి చేయబడుదురు.

(ఎ) ప్రయాణదూరము మొత్తముమీద రెండు సింగిల్ ప్రయాణము రేట్లకు తగ్గింపురేట్ల ప్రకారము ఇప్పటికే చెల్లించబడిన మొత్తమునకు గల తేడా, మరియు.

(బి) పై (ఎ) అయిటమునకు సమానమగు అదనపుఛార్జి మొత్తము అనగా టికెట్లు 1-కి రు 5/-లకు మించకుండా యుండునట్లు ఛార్జి చేయబడును.

(vi) ఈ రిటరన్ టిక్కెట్లు యిచ్చుకాలము యీ క్రింది విధముగా నుండును.

	ప్రారంభం	ఆఖరు
(ఎ) దసరా సెలవులు	28-9-59	11-10-59
(బి) దీపావళి సెలవులు	19-10-59	1-11-59
క్రిస్మస్ సెలవులు	15-12-59	5-1-60

తిరుగు ప్రయాణము పూర్తిచేయుటకు కాలవ్యవధి టిక్కెట్టు జారీచేసిన రాటినుండి 15 దినములు.

(v) టిక్కెట్టు అడ్వాన్సుగా తీసికొనియున్న, ప్రయాణము ప్రారంభించిన తేదీ అర్ధరాత్రినుండి పై ప్రకారము టిక్కెట్లు కాలవ్యవధి లెక్కకట్టు కొనవలెను.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

తుంగభద్ర బోర్డు: ఇరిగేషన్ బ్రాంచి:

టిట్ టెండరు నోటీసు

సూపరింటెండింగ్ ఇంజనీరు (ఇరిగేషన్ బ్రాంచి) తుంగభద్ర బోర్డు, తుంగభద్ర డాం పోస్టు, హోస్పేట (కర్నూలు) వారిచే తుంగభద్ర డాం వద్ద గల తమ ఆఫీసునందు యీ క్రింది పనులకు వేరువేరుగా సీలువేసిన టెండర్లు దాఖలు చేసికొనబడును.

వరుస నెం. (1)	పని పేరు (2)	టెండర్లు దాఖలుకు ఆఖరుతేదీ (3)	ఎ తేదీనుండి టెండరు ఫారములు లభించేది (4)	టెండరు ఫారముల ఖరీదు (పన్నుతో) (5)	బయానా సొమ్ము (6)
1.	హైలెవల్ కాల్వ 4-0-570 మైలు వద్ద అండర్ టన్నల్ కట్టుట	20-10-59	5-10-59 టు 17-10-59	రు. 5-08	రు. 1950
2.	హైలెవల్ కాల్వ 4-8-650 మైలు వద్ద అండర్ టన్నల్ కట్టుట	20-10-59	5-10-59 టు 17-10-59	5-08	1950
3.	హైలెవల్ కాల్వ 4-6-416 మైలు వద్ద అండర్ టన్నల్ కట్టుట	20-10-59	5-10-59 టు 17-10-59	5-08	3500
4.	హైలెవల్ కాల్వ 1-3-150 మైలు వద్ద 'L' తరగతి వంతెన కట్టుట	20-10-59	5-10-59 టు 17-10-59	5-08	800
5.	హైలెవల్ కాల్వ 3-7-110 మైలు వద్ద 'L' తరగతి వంతెన కట్టుట	20-10-59	5-10-59 టు 17-10-59	5-08	800
6.	4-6-416 మైలు నుండి 5-6-800 మైలు వరకు హైలెవల్ కాల్వ త్రవ్వుట	20-10-59	5-10-59 టు 17-10-59	10-15	5000
7.	5-6-830 మైలు నుండి 6-6-0 మైలు వరకు హైలెవల్ కాల్వ త్రవ్వుట	20-10-59	5-10-59 టు 17-10-59	10-15	5000
8.	మై॥15-1139 అడుగుల నుండి మై॥ 16-343 అడుగుల వరకు హైలెవల్ కాల్వ త్రవ్వుట	27-10-59	11-10-59 టు 22-10-59	10-15	50000

1. టెండరు ఫారము: కే-2. ఫారము.

2. పైన తెలిపిన తేదీలలో మ॥ 3 గంటలవరకు టెండర్లు దాఖలు చేసికొనబడును. అదేదినము సా॥ 3-30 గంటలకు హాజరులోనున్న టెండరర్లు లేక వారి యేజెంట్లు యెదుట తెరువబడును.

3. టెండర్లు పెట్టదలచినవారు కంట్రాక్టు డాకుమెంట్లు చూడగోరిన యెడల, కాలము (4) లో తెలిపిన తేదీల మధ్య, ఆఫీసు పనిదినములలో ఉ॥ 10-30 నుండి సా॥ 5-30 వరకు యేదినమునందైనను, సూపరింటెండింగు ఇంజనీరు వారి ఆఫీసులో చూడవచ్చును.

4. టెండర్లు నిర్ణయించిన ఫారములో వుండవలెను. పదరు ఫారములు కావలసినవారు, 5 వ కాలములో తెలిపిన మొత్తము కట్టి పొందిన చలాను జత పరుస్తూ దరఖాస్తుచేసి పొందవలెను. ఈ సొమ్ము యే స్థితిలో కూడా తిరుగురాదు.

5. ప్రతి టెండరు వెంట 6 వ కాలములో తెలిపిన మొత్తమునకు ట్రెజరీ చలాను జతపర్చవలెను. అంగీకరించిన టెండర్లకు యీ సొమ్ము సెక్యూరిటీ డిపాజిట్టుగా వుంచుకొనబడును. అంగీకరింపబడని టెండర్లకు వారు కట్టిన సొమ్ము తిరుగుజమ యివ్వబడును.

6. పైన తెలిపిన (4), (5) పేరాలలో చూపిన మొత్తములను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, హైలెవల్ కెనాల్ డివిజన్, (అపరావతి) హోస్పేట పి. ఓ. టి. బి. బోర్డు, వారిపేరునకు "టి. బి. పి. ఇంటర్ స్టేట్ పాసెంజర్ బిట్వీన్ అకౌంటెంటు జనరల్స్, ఆంధ్ర & మైసూరు" అని ఆంధ్రప్రదేశ్ కు చెలువల నుండు రాష్ట్రములలోనుండే ట్రెజరీలు, బ్యాంకులలో చెల్లించువారు, చెల్లించవలెను. ఆంధ్రప్రదేశ్ లోని ట్రెజరీలు బ్యాంకులలో చెల్లించేవారు "డిపాజిట్సు & అడ్వాన్సెస్, డిపాడిట్స్ వాట్ బేరింగ్ ఇంటరెస్టు—అదర్ డిపాజిట్ అకౌంట్సు—డిపాజిట్సు మెంటల్ అదర్ జుడిషియల్ డిపాజిట్సు - సివిల్ డిపాజిట్సు—రెవిన్యూ డిపాజిట్స్" అని చెల్లించవలెను.

తుంగభద్ర డాం, హైట్ పి. ఓ. (హోస్పేట.) } సూపరింటెండింగు ఇంజనీరు. ఇరిగేషన్ బ్రాంచి, తుంగభద్రబోర్డు.

101 మంది బాలలకు సర్వోదయ పాత్రలు

గవర్నర్ చే పంపిణీ

హైదరాబాద్, సెప్టెంబరు 19: తన్నుతాను మరచిపోయి మానవసేవయందే నిమగ్నమైనవారికి నిజమైన మనశ్శాంతి లభించగలదని గవర్నరు శ్రీ భీమసేన్ సాచార్ చెప్పారు.

బీజ్జానాలో నిన్న బాల సర్వోదయ మహాసభను ప్రారంభించి 101 మంది బాలల 'సర్వోదయ పాత్రలను పంచిపెట్టారు. సమావేశానికి వచ్చినవారిలో పభాపతి శ్రీ కాశ్వీరరావు, శాసన పరిషత్ అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు వున్నారు.

శ్రీ దాచేపల్లి పాపయ్య గవర్నరును ప్రత్యుద్దానం చేశారు. శ్రీ తాళ్లపల్లి లక్ష్మీనరసింహారావు గవర్నరుకు అతిథులకు స్వాగతం ఇచ్చారు. శ్రీ సి. వి. చారి గవర్నరును, సభాధ్యక్షులను పందస్యులకు పరిచయం చేశారు.

సమావేశానికి అఖిలభారత శాంతి సేనాసమితి సమావేశకర్త శ్రీమతి ఆశాదేవి ఆర్యనాయగం అధ్యక్షతవహించారు.

"సంపద, సౌకర్యాలు వున్నంతమాత్రాన మనశ్శాంతి లభించదు. అమెరికా, ఇంగ్లండు దేశాలు సంపత్తో తులతూగుతూ ఇతరులకు కూడా సహాయం చేస్తూ వున్నప్పటికీవారికి నిజమైన మనశ్శాంతి అనేదే లేదు. పరులకోసం స్వార్థం మరచిపోయిన వారికే మనశ్శాంతి వుంటుంది. జీవితము సుఖంగా గడపాలంటే ఇవ్వటమేగాని పుచ్చుకోకూడదని పెద్దలు అంటారు. అగదరికీ భూములువుండవు కాబట్టి నిన్నే బాటే 'సర్వోదయపాత్ర' అంటూ ఏర్పాటుచేశారు. ఈపాత్రలో కుటుంబంలోని ప్రతిఒక్కరూ గుప్పెడు గింజలు వేయటంద్వారా పేదవారికి సహాయం చేయవచ్చును. ప్రతియొక్కరికీ దేశసేవ చేసేమార్గం ఇది ఒక్కటే. ఇల్లాంటి సమావేశములద్వారా ప్రజాసేవచేయటం ఎల్లాగో చిన్నవయస్సులోనే తెలుసుకొనుటకు అవకాశం లభించగలదని." అని గవర్నరు చెప్పారు.

సర్వోదయ పాత్రంద్వారా ప్రజాసేవ చేయటం నేర్చుకోవలసిందిగా శ్రీమతి ఆశాదేవి బాలలకు హితవు ఇచ్చారు.

శ్రీమతి పాపయ్య గోదావరి వరదబాధితుల సహాయనిధికి రు. 151 లు విరాళం ఇచ్చారు.

ఫిలిం డివిజన్ వారి వార్తాచిత్రి ప్రదర్శనములు: పిల్లల థియేటర్, (మాంటీ రోడ్) ప్రోగ్రాము. భారతదేశ సుందర దృశ్యాలు, పనిచేసి తెలిసికోడం, కేరళ, గోదావరి, కాశ్మీర్ వసంతము-ఇటీవల భారత వార్తాచిత్రములు. 22, 23, 24 తేదీలలో సాయంత్రం 6 గంటలు. రేటు రు. 0.25 నుండి పైకి॥. DA-59/221

స్థలము అమ్మకము

ప. గో. జిల్లా తాడేపల్లి గూడెమువందు రైల్వేస్టేషనుకు, పంచాయితీపొస్టాఫీసులకు సమీపమునగల వా స్వంతస్థలము సుమారు 1300 చ. గ. ఇళ్లుగాని, బస్సు షెడ్డుగాని, థియేటర్ గాని నిర్మించుకొనుటకనువైనది అమ్మకమునకు ఉన్నది. కావలసినవారు గుంటూరు వీరబ్రహ్మముగారు, జ్యువెలర్ తాడేపల్లిగూడెం వారి ద్వారా వివరములు తెలిసికొనవచ్చును. పడమి శ్రీనివాసాచార్యులు, డైమండ్ సెంటర్. 21, వరదా ముత్యిప్పన్ వీధి, మద్రాసు-1.

పశ్చిమబెంగాల్ ఆహారోద్యమం

మొత్తం చనిపోయిన వారిసంఖ్య 41 మాత్రమే

కలకత్తా, సెప్టెంబరు 19: కలకత్తా, హౌరాలలోనూ, 24 పరగణాల జిల్లాలోను, ఈ మధ్య ఆహారోద్యమం సందర్భంలో పోలీసు కాల్పులవల్ల 27 మంది, మూకల దౌర్జన్యంవల్ల 14 మంది చనిపోయారని పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ప్రకటించింది. అల్లర్ల సందర్భంలో వందలాది ప్రజల జాడ తెలియడంలేదని పత్రికలలో వెలువడుతున్న వార్తలు అభూతకల్పనలు కలకత్తాలోగాని జిల్లాలోగాని మొత్తం 111 మంది జాడ మిద్దట్లో కన్పించలేదు. కాని వారిలో 98 మంది ఆచూకీ తేలింది. ఇంకా ముగ్గురికోసం అన్వేషణ జరుగుతోంది." అని ప్రభుత్వం ప్రకటించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టిట్ టెండరు నోటీసు

ఖమ్మం జిల్లాలోని (తల్లాడజంక్షన్ నుండి యెల్లందు భద్రాచలం రోడు మైలు 13 నుండి 26/2 వరకు బ్లాక్ టాపింగ్ చేయుటకు సీలువేయబడిన టెండర్లు 15-10-59 తేదీ మధ్యాహ్నము 2 గంటల వరకు సూపరింటెండింగు ఇంజనీయరు వరంగల్ సర్కిల్, వరంగల్ వారి కార్యాలయములో తీసుకొనబడగలవు. టెండరుఫారము వగైరాలు పై అధికారి కార్యాలయమునుండి 1-10-59 తేదీ నుండి 13-10-59 వరకు ఆఫీసు పనిచేయు కాలములో పొందవచ్చును. ఇందునిమిత్తము చలానుద్వారా 18 రూ॥ 26 నుండి॥ అమ్మకపు పన్నుతో పాటు ఈ క్రింది సుదపరించిన అకౌంటు హెడ్ కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు (ఆర్ & బి) ఖమ్మంగారి పేరిట కట్టవలయును. డబ్బు రెట్టి పరిస్థితులయందును వాపసు యివ్వబడదు.

Major Head: T. Remittances - Cash Remittances - Within India
Minor Head III Other Remittances - Public Works Remittances items adjustable by P. W. D.

పై పనికి కట్టవలసిన ధరావతు రు. 4635/- ఇట్టి ధరావతును ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు (ఆర్ & బి) ఖమ్మంగారి పేరట ఈ క్రింది అకౌంటు హెడ్ కు జమకట్టి చాలాను టెండరువెంట పంపవలెను.

Major Head: P. Deposits and Advances-
P. II deposits not bearing interest
Minor Head: Civil and Criminal Court deposits - Earnest money Deposits.

పని పూర్తి చేయుకాలము: 12 మాసములు.

పదరు టెండరు ఆ దినమున సే మధ్యాహ్నము 2-30 గంటలకు (హిందూ దేశ కాలమాన ప్రకారము) తెరువబడును.

ఈ క్రింది అధికారి యే ఒక టెండరుగాని లేక అన్ని టెండర్లుగాని కారణము సూచింపకయే నిరాకరించు అధికారము కలిగియున్నారు.

పి. చెందర్ రావు,
సూపరింటెండింగు ఇంజనీరు. వరంగల్ సర్కిల్, వరంగల్.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

రైల్వే కేటరింగు ఎస్టాబ్లిష్‌మెంట్లకు యీ క్రింది వరకుల సప్లయికి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నది.

వరకు పేరు	నెలకు కావలసిన సుమారు వరకు	చెల్లించవలసిన బయానాసొమ్ము	కంట్రాక్టు కాల పరిమితి
1. కందిపప్పు	బస్తా 1టికి 2½ ఇంపీరియల్ మణుగుల 150 బస్తాలు	రు 800	1-11-59 నుండి 6 నెలలు
2. చింతపండు	2000 పీసులు	రు 475	Do
3. నువ్వులనూనె డబ్బా 1టికి 11 పీసులు గల 200 టిన్నులు (ఆగ్ మార్క్ అయినచో శ్రేష్టము)		రు 900	Do

(2) టెండర్లు నిర్ణయించిన ఫారములో పంపవలెను. పదరు ఫారము టెండరు 1టికి రు. 5/-(అయిదురూపాయలు వంతున) నేరుగాగాని రెమిటెన్సు ద్వారాగాని యీ మొత్తం చెల్లింపబడుటకు కారణము తెలుపుచు చీఫ్ క్యాషియర్, దక్షిణరైల్వే, పార్కుటౌన్, మద్రాసు-3 వారికి చెల్లించి, క్రింది పంతకందారువారి ఆఫీసునుండి పొందవచ్చును. ఒక్కొక్క అయిటమునకు వేరు వేరుగా లేక ఒకటిగా కోటేషనులు పంపుకొనవచ్చును.

(3) టెండరు ఫారములు యితరులకు మార్చకూడదు. ఇవి 25-9-59 వ తేదీ సా॥ 3 గంటల తరువాత అమ్మబడవు.

(4) బయానా సొమ్ము చీఫ్ క్యాషియర్, దక్షిణరైల్వే, మద్రాసు-3 వారికి రొఖముగాగాని మనియార్డరుద్వారాగాని 30-9-59 తేదీన సా॥3॥గం॥లకు మించకుండా చెల్లించవలెను.

(5) టెండర్లను 6-10-59 వ తేదీన సా॥ 3 గంటలలోగా దాఖలు చేయవలెను. వానివెంట ఒరిజినల్ లో ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు జతపర్చి పంపవలెను. టెండర్లు 8-10-59 తేదీన తెరువబడును.

(6) తక్కువ టెండరునుగాని యే యితర టెండరునుగాని అంగీకరించుటకు అడ్మినిస్ట్రేషన్ వారు బద్ధులుగారు. మరియు యే టెండరునైన నిరాకరించుటకుగాని, అంగీకరించుటకుగాని తగిన కారణములు తెలుపు బాధ్యత కూడా వహింపరు. మరియు టెండర్లను భాగములుగాను, ఒకే అయిటమును ఒక కంట్రాక్టరుకంటె యెక్కువమందికి యిచ్చుటకు అధికారంకూడా రిజర్వు చేసికొనియున్నారు.

(7) ఇతర వివరములు క్రింది పంతకందారునుండి పొందవచ్చును.

మద్రాసు-3. 14-9-59. } చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

క్రీడారంగం

భారతదేశంలో ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు కార్యక్రమం

ఐదు టెస్టులు ఏర్పాటు: హైద్రాబాదులో వీల్లేదని కంట్రోల్ బోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: డిశంబర్ లో ప్రారంభంఅవుతున్న ఆస్ట్రేలియాజట్టు భారత సంచార కార్యక్రమాన్ని, భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు కార్యవర్గం నేడిక్కడ సమావేశమై ఖరారుచేసింది.

ఆస్ట్రేలియాజట్టు సంచార కార్యక్రమం: పాకిస్తాన్ నుంచి డిశంబరు 10-వ ఢిల్లీకి ఆగమనం. మొదటి టెస్టు పోటీ ఢిల్లీ వద్ద 12, 13, 14, 16, 17 తేదీలలో జరుగుతుంది.

రెండవ టెస్టుపోటీ కాన్పూర్ లోగానీ లక్నోలోగానీ డిశంబర్ 19, 20, 21, 23, 24 తేదీలలో జరుగుతుంది.

డిశంబర్ 27, 28, 29 తేదీలలో బోర్డు అధ్యక్షుని జట్టుతో అహమ్మదాబాద్ వద్ద మామూలుఆట ఆడుతారు.

మూడవ టెస్టు బొంబాయివద్ద 1960 జనవరి 1, 2, 3, 5, 6 తేదీలలో.

జనవరి 9, 10, 11 తేదీలలో చెంగుల్పూరు వద్ద భారత విశ్వవిద్యాలయాల పడికొండు జట్టుతో మామూలుఆట.

నాలుగవ టెస్టు - మద్రాసువద్ద జనవరి 13, 14, 15, 17, 18 తేదీలలోను, అయిదవ టెస్టు - కలకత్తావద్ద జనవరి 22, 24, 26, 27, 28 తేదీలలోను జరుగుతాయి.

జనవరి 2-వ ఆస్ట్రేలియా జట్టు పడ్డీకి బయలుదేరివోతారు.

హైద్రాబాదుకు ఒక టెస్టు కేటాయించే విషయంలో, హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్ వారు వ్రాసిన లేఖను ఈసమావేశం పరిశీలించింది. ఈ అయిదు కేంద్రాలు నిర్ణయించి ఉండటంవల్ల ఈ విషయంలో ఏమిచేయటానికీ ఇప్పుడు వీలులేదని క్రికెట్‌బోర్డు కార్యవర్గం వ్యక్తం చేసింది. పైగా యీ పోటీలను ఒకసారి హైదరాబాదులోను ఇంకోసారి కాన్పూర్ లోను ఏర్పాటు చేయటానికి ఉత్తరప్రదేశ్, హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్లన్నుంచి ఒక ఒప్పందం ఉన్నటానికి దాఖలా ఏమీ లేదనిగూడా ఈ సమావేశం పేర్కొన్నది.

టెస్టుకేంద్రాలు, లక్షరూపాయలు పూచీకత్తుఇచ్చి, రోజుకు టిక్కెట్టుకు 25 నయాపైసలు చొప్పున పరిచారికి చెల్లించవలసినదిగా క్రికెట్ కంట్రోల్ బోర్డుకోరింది. ఈ మొత్తాలతోపాటు, టెస్టుకేంద్రాలు, బోర్డుకు ఈ క్రింది విధంగా ప్రత్యేకవిరాళాలు చెల్లిస్తాయి. రు 25 వేలనుంచి 50 వేలవరకు లాభం సంపాదించే కేంద్రాలు రు 10 వేలు రు 50 వేలపైన లాభం చేసేకేంద్రాలు 15 వేలు ఇస్తాయి.

మామూలు ఆటలుజరిగే చెంగుల్పూర్ అహమ్మదాబాద్ కేంద్రాలు 15 వేల పైచిలుకు లాభంసంపాదించే పక్షంలో చెరి రు 2500 చొప్పున చెల్లించవలసి ఉంటుంది.

ప్రత్యేక విరాళాలద్వారా లభించే మొత్తాన్ని ఆస్ట్రేలియాజట్టుతో ఆడకుండా, పాఠశాలలు, రాంజీ ట్రాఫీ పోటీలలో పాల్గొనే అపోసియేషన్లకు బోర్డు పంపిణీచేస్తుంది.

మళ్ళీ ఆడిన కాన్పూర్ ఫైనల్సులో జార్జి టెలిగ్రాఫ్సును ఓడించి ఐ.యఫ్. ఎ. షీల్డ్ ఫుట్‌బాల్ టూర్నమెంట్ సెమీ ఫైనల్ లో ప్రవేశించింది.

ఇంకొక్క నిముషంలో ఆట ఆఖరు అవుతుందనగా ఇన్ సైడ్ లెఫ్ట్ బలరాం ఈ గోలును సాధించాడు. నేడు మళ్లీ జరిగిన ఈ ఆటలో తూర్పు బెంగాల్ గోలుకొట్టే అనేక మంచి అవకాశాలను పోగొట్టుకున్నది. ఉభయులు బాగా విజృంభించి ఆడారు. రిఫరీ చాలా మంది ఆటగాళ్లను హెచ్చరించవలసి వచ్చింది.

కూర్చున్న చెట్టుకొమ్మ విరిగి 13 మందికి గాయాలు

కలకత్తా, సెప్టెంబరు 20: మహమ్మడన్ స్పోర్టింగ్ గ్రౌండ్ బి జట్ల మధ్య జరుగుతున్న ఫుట్ బాల్ ఆటను చూడటం కోసం, ఒక చెట్టుకొమ్మమీద కూర్చున్న 13 మంది ఆ కొమ్మ విరగటంతో క్రిందపడి గాయపడ్డారు. వీరిలో ఆగుగురికి బలమైన గాయాలు తగిలాయి. వీరంతా 13 అడుగులపైనుంచి క్రింద పడ్డారు, ఈపోటీ ఫలితం చూడకుండానే వీరిని ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు.

విశాఖపట్నం జట్టుకు ట్రాఫీ

భారత నౌకాదళం బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్

కొచిన్, సెప్టెంబరు 20: నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన భారత నౌకాదళం బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో తూర్పు కోస్తా కమాండ్ జట్టు, 69-55 పాయింట్లతో కొచ్చిన్ కమాండ్‌ను ఓడించి ట్రాఫీని గెల్చుకున్నది.

విశాఖపట్నానికి చెందిన ఈ తూర్పు కోస్తా జట్టులో మిత్రా 26, చావక్ సింగ్ 19 పాయింట్లు సాధించారు.

ఆట ప్రారంభమైన లగాయితు ఆఖరువరకు విశాఖజట్టు పైచేయిగానే ఉంది.

భారత నౌకాబలాధిపతి వైస్ అడ్మిరల్ రామదాస్ కళాశాలలు పంచిపెట్టారు.

డిశంబర్ లో మద్రాస్ లో జరుగనున్న సైనికబలాల (సర్వీసెస్) బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనే నౌకాబలం జట్టును నేడు నిర్ణయించారు. దీనికి లెఫ్టినెంట్ సి. సి. పాల్ (వెందుమతి) కెప్టెన్‌గా ఎన్నికైనారు.

శ్రీలంక పోటీలనుంచి భారత్ ఉపసంహరణ

కొలంబో, సెప్టెంబరు 20: వారం ఇక్కడ జరుగవలసిఉన్న బాస్కెట్ బాల్ త్రైపక్ష పోటీలలో పాల్గొనరాదని తీరా ఇప్పుడు భారతదేశం నిర్ణయించుకోవటం, ఈ దేశంలోని బాస్కెట్ బాల్ అభిమానులకు తీవ్ర ఆశాభంగం కలిగించింది. భారతదేశం, పాకిస్తాన్, శ్రీలంకల మధ్య ఈ పోటీ ఏర్పాటైంది.

పాకిస్తాన్ జట్టు మొన్ననే ఇక్కడికి చేరుకున్నది. ఇప్పుడక్కడ పాకిస్తాన్, శ్రీలంకల మధ్య ఈనెల 23, 25, 27 తేదీలలో మూడు పోటీలు జరుగుతవి.

ఆంధ్రరైతుల దేశయాత్ర

హైదరాబాద్, సెప్టెంబరు 19: నిజామాబాద్ జిల్లాకుచెందిన అయిదు వందలమంది కిసానులు 15 వ తేదీ సాయంత్రం ప్రత్యేక రైల్లో భారత సందర్శనకు బయలుదేరారు. నిజామాబాద్ జిల్లా వ్యవసాయ సంఘం ఏర్పాటుచేసిన ఈ యాత్రికా బృందంలో 395 మంది పురుషులు 135 మంది స్త్రీలు 12 గురు పిల్లలు వున్నారు. కాసవ పరిషత్ సభ్యులు శ్రీ సి. హనుమంతరెడ్డి నాయకత్వమున ఈ బృందం 35 రోజులపాటు రైల్లో 4 వేలమైళ్ళు, బస్సులో 1600 మైళ్ళు పర్యటించి పారిశ్రామిక కేంద్రాలను, ప్రాజెక్టులను, పవిత్రస్థలాలను వివిధ పట్టణాలను సందర్శిస్తారు. వీరివెంట నిజామాబాద్ జిల్లా వ్యవసాయోద్యోగి వారి సహాయకుడు కూడా వున్నారు. వీరిని ఈ రైతులవెంట రాష్ట్ర ప్రభుత్వంవారు పంపుతున్నారు.

ఈ ప్రత్యేక రైలు ఉదయం విజయవాడచేరి రాత్రి బయలుదేరి విశాఖపట్నం వెడుతుంది.

సెమీ ఫైనల్స్‌లో తూర్పు బెంగాల్

ఐ. యఫ్. ఏ. షీల్డ్‌ఫుట్‌బాల్

కలకత్తా, సెప్టెంబరు 20: క్రిందటి పోటీలలో షీల్డ్ విజేతలైన తూర్పు బెంగాల్ జట్టు నేడు

ఇంగ్లండ్ పర్యటనలో 65 వేల పౌన్లలాభం

ఇంగ్లండులో పర్యటించిన భారత క్రికెట్ జట్టు బోర్డుకోశాధికారి శ్రీ ఏ. యన్. ఘోష్, ఈసమావేశంలో మాట్లాడుతూ భారత క్రికెట్ జట్టు ఇంగ్లండ్ పర్యటనద్వారా, అయిదారు వేలపౌన్ల నికర లాభం వచ్చిందన్నారు.

1. టెస్టుఆటలలో అంపైర్ల నియామకము, 2. బెలుతురు, 3. 'డ్రాగ్' 'త్రో'ల విషయంలో అప్పీలు చేసుకోవటాన్ని గురించి ఇంపీరియల్ క్రికెట్ సమావేశంలో జరిగిన చర్చలు, చేసిననిర్ణయాలపై, భారతజట్టుమేనేజర్ శ్రీ ఫతేసింగ్ గయక్వాడ్ శ్రీ ఘోష్‌లు కార్యవర్గానికి ఒకనివేదిక సమర్పించారు.

రాంజీ ట్రాఫీ

లీగ్ కంనాకవుట్ పద్ధతే కొనసాగుతుంది

రాంజీ ట్రాఫీ ఆటలను లీగ్ కంనాకవుట్ పద్ధతిలో నే కొనసాగించాలని కార్యవర్గం నిర్ణయించింది.

భారతదేశంలో పాక్ జట్టు పర్యటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: 1960-61 శీతాకాలంలో ఈ దేశంలో పర్యటనకు రావలసినదిగా భారతదేశం పంపిన ఆహ్వానాన్ని పాకిస్తాన్ అంగీకరించింది.

ఆకాశవాణి

బుధవారం, సెప్టెంబరు 23:

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7 తె. వా॥ 7-15 బి. ఎస్. లక్ష్మీనారాయణ్ 7-45 సంగీత శిక్షణ 8 ఆం. వా. 8-15 హిం. వా. 8-30 హిం. సం. పాఠం.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 4 మహిళా సమాజం 1.30 లయవిద్యాపం: నిలయ విద్యార్థులకు 1-50 తెలుగులో వా. 2 శాస్త్రీయ సంగీత్ 2-10 ఉర్దూ. వా. 2-20 ఉ. పా. విద్యార్థులకు (ఉర్దూ.) 3-45 ఉ. పా. విద్యార్థులకు.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో కార్యక్రమం 7 తెలుగులో వా. 7-15 అదాన్ ప్రదాన్ 7-30 వార్తావాహిని 7-40 విరామసంగీతం 7-45 మహమద్ అజీముద్దీన్: ఘజల్ 8 అన్నాకర్నీ నా: నాటిక (విజయవాడనుండి రిలే) 8-30 జాతీయ కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే) 8-50 మహమ్మద్ అజీముద్దీన్ ఘజల్ 9 ఆంగ్లమున వా. 9 15 బంగారీబాయ్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 (ఎ) వలె.

(30.86 మీటర్లు)

మ॥ 12-30 (ఎ) వలె 2-10 శాస్త్రీయసంగీతం 2-20 పి కుప్పస్వామి: వయొలిన్ 3 45 (ఎ) వలె,

సా॥ 6-15 గ్రా. కార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రా. కార్యక్రమం7-30 (ఎ) వలె 9 ఆం. వా. 9-15 లలిత సంగీత్ (విజయవాడనుండి రిలే) 9-30(ఎ) వలె 10-30 వాతావరణ సూచన ప్రసారసమాప్తి

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-20 శుభోదయం 8-40 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 7 తె. వా. 7-15 హైదరాబాద్ వలె 7.45 సంగీత శిక్షణ 8 ఆం. వా. 8-15 హిం. వా.

మ॥ 12-30 కార్యక్రమం 1 ఎస్. వి. రమణమూర్తి, 1-30 వాద్యగీత 1-50 తె. వా. 3-30 శ్రోతలు కోరినపాటలు 4-45 ఉ. పా. విద్యార్థులకు (హైదరాబాద్ నుండి రిలే) 4-15 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రా. కార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రా. కార్యక్రమం 7-30 వార్తావాహిని:(హైదరాబాద్ నుండి రిలే) 7-40 లలిత సంగీతం: 8 అన్నాకర్నీ నా: నాటిక 8-30 జాతీయ కార్యక్రమం (ఢిల్లీ నుండి రిలే) 8-50 శాస్త్రీయ సంగీతం 9 ఆం. వా. 9-15 లలిత సంగీతం: 9-30 దదలవాడ సుబ్బయ్య: వయొలిన్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(319.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళ గానం 7 తుది ప్పాడల్ గళ్ 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 తె. వా 7-30 డి. కె. పట్

పురపాలక సంఘాల ఎన్నికలు

ఒంగోలు

5, 6, వార్డులనుంచి కుంచాల రామయ్య, కొప్పరపు రామబ్రహ్మానంద రావుగారలు పోటీ లేకుండా ఎన్నికయారు. పోటీ 16 వార్డులలోని 18 స్థానాలకు 44 గురు పోటీ చేస్తున్నారు. 16 వ వార్డులో ఈ క్రిందివారు పోటీ చేస్తున్నారు

శ్రీమతి జీవరత్నం వాయంగు, తేళ్ళ జేమ్సు శామ్సన్, కె. మోజెస్, అల్లి వెంకటసుబ్బయ్య, టి. కె. సత్యం గారలు.

ఏలూరు

పురపాలక ఎన్నికల్లో 26 వ వార్డు నుంచి శ్రీ వారిచ రాజావీరయ్య స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారు. కమ్యూనిస్టు పక్ష అభ్యర్థి కోరు.

విజయనగరం

14 వ వార్డునుండి శ్రీ బొడ్డు ముద్దు కృష్ణారావు కూడా పోటీ లేకుండా ఎన్నికయారు. దానితో నాలుగు వార్డులలో పోటీలేగు. వీరు: శ్రీ అప్పాసాని అప్పన్నదొర, డా॥ బి.వి. సంజీవరావు, పన్నెల గోపాలం, బొడ్డు ముద్దు కృష్ణారావు. పోటీ చేస్తున్న వారిలో 19 మంది తిమఅధికారసభ్యులు అని "సిటిజన్స్ ఫ్రంటు" నాయకులు శ్రీ కొట్టం శ్రీరామమూర్తి ప్రకటించారు.

ప్రొద్దుటూరు

14 వ వార్డులో శ్రీ కె. రామయ్య శెట్టి శ్రీమతి కామిశెట్టి సుబ్బరత్నమ్మ గారలు తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకోవడంమూలంగా శ్రీ కొప్పరపు సుబ్బారావు, శ్రీమతి యమునాదేవమ్మ పోటీ లేకుండా ఎన్నికైనారు.

17 వ వార్డులో శ్రీ మీరా మొదీన్ తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోవడంమూలంగా శ్రీ అండ్లగుత్తి బాదుల్లా సాహెబు పోటీ లేకుండా ఎన్నికైనారు.

18 వ వార్డులో శ్రీ యం. అబులీ అజీజ్ తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోవడం మూలంగా శ్రీ మార్కాపురం సుబ్బన్న పోటీ లేకుండా ఎన్నికైనారు.

తాండూరు పురపాలకసంఘం అధ్యక్షుని ఎన్నిక

హైదరాబాద్, సెప్టెంబరు 18: శ్రీ పి. అనంతరెడ్డి తాండూరు పురపాలక సంఘం అధ్యక్షుడుగా ఎన్నికైనారు. శ్రీ వారాయణరావు రాజీనామా ఇచ్చినందున ఈ ఎన్నిక అవసరం అయింది.

కర్నూలు

పోటీలేకుండా 5 గురి గెలుపు

కర్నూలు, సెప్టెం 20: కర్నూలు పురపాలక సంఘం 32 స్థానాలకు గాను 5 స్థానాలకు పోటీలేగు. మిగతా 27 స్థానాలకూ 67 గురు పోటీచేస్తున్నారు. పోటీచేస్తున్న అభ్యర్థుల పేర్లు:

1 వ వార్డు శ్రీ నవాబ్ పన్నిఖాన్, పి. రామకృష్ణారెడ్డి; ఇస్మాయిల్ బేగ్; 3 వ వార్డు శ్రీయుతులు మహమ్మద్ గౌసు; కృష్ణారావు; 4 వ వార్డు కె. లక్ష్మణసింగ్; గుండురావు; 5 వ వార్డు కౌసుల చిన్న తిమ్మయ్య; ఇస్మాయిల్ గాయలింగం; 7 వ వార్డు మహమ్మద్ హుసేన్ పుల్లన్న; 8 వ వార్డు పల్లాభిరామయ్య బక్కన్న; శ్రీయుతి నారాయణమ్మ, వంకటసుబ్బమ్మ, మణెమ్మ 9 వ వార్డు మహాదేవరావు; ఇస్మాయిల్; 10 వ వార్డు యస్. గఫూర్; అబ్దుల్ అలంసాబ్; 11 వ వార్డు ఇబ్రహీం పాషాబ్; దాగులాల్; శ్రీమతి రుక్మిణమ్మ; రాబిన్ బి; 14 వ వార్డు నవాబ్ ఖాన్; చిన్న పుల్లన్న; 15 వ వార్డు పాలాది రామయ్య; అచ్చన్న; అబ్దుల్ జబ్బార్ మోహన్ రావు; 16 వ వార్డు తిప్పన్న; అబ్దుల్ మజీదు; 17 వ వార్డు పాలమియ్యా; జి. పలాం మియ్యా; రాం. పత్తారుమియ్యా; 18 వ వార్డు అబ్దుల్లా 18 వ వార్డు అబ్దుల్లాఖాన్, అమీర్ అలీఖాన్, అమీర్ మియ్యా. 19 వ వార్డు-నిసారు అహమ్మదీ, అబ్దుల్ రహీం. 20 వ వార్డు దేవదాసం, రామకోటిశ్వరరెడ్డి, తిరుపతియ్య, మూబు ఖాన్, జమ్మన్న, నాగప్ప, అంబాటి అయ్యన్న. 21 వ వార్డు రహీమాన్ బేగ్, ఎల్లప్ప, దాదాఖ్ మియ్యా, శ్రీమతి టి. కె. రాజమ్మ, వై. వి. శేషమ్మ. 23 వ వార్డు వీరారెడ్డి, కె. సుబ్రమణ్యం. 25 వ వార్డు-వాగమ్మ, గట్టయ్య సుంకన్న, హుసేనప్ప. 26 వ వార్డు-కె. వాగిరెడ్డి, నీలంరాజు చంద్రయ్య. 27 వ వార్డు, కె. విఠల్ రావు మరియు దానుగారలు. స్త్రీల స్థానాలు మూడింటికి 7 గురు స్త్రీలు పోటీచేస్తున్నారు. బుధవారపుపేటలో జనరల్ స్థానానికి నుహీర్ పోటీచేస్తున్నది.

పెద్దాపురం

పోటీలేకుండా 7 గురి ఎన్నిక

పెద్దాపురం, సెప్టెంబరు 15: పెద్దాపురం పురపాలక సంఘానికి పోటీ లేకుండా ఇదివరకే ఎన్నికైనఆరుగురూ కాక 5 వ వార్డునుంచి శ్రీ చిలకమర్తి తిరుపెంగళాచార్యులుకూడా ఇప్పుడు పోటీలేకుండా ఎన్నికైనారు. మొత్తం 7 గురు పోటీలేకుండా ఎన్నికైనారు.

కళాశాలల్లో చదువకుండా డిగ్రీలు

బొంబాయి విశ్వ విద్యాలయ నూతన పథకం

బొంబాయి, సెప్టెంబర్ 19: కళాశాలల్లో చదవకుండా పరీక్షలకు కూర్చొని పట్టాలు(డిగ్రీలు) సంపాదించే పద్ధతిని బొంబాయి విశ్వ విద్యాలయం వచ్చేసంవత్సరం నుంచి ప్రవేశపెడుతున్నది.

నగరంలోని వివిధ కళాశాలల్లోను ప్రవేశానికివస్తున్న విద్యార్థుల సంఖ్య క్రమ క్రమంగా హెచ్చుతున్నందువల్ల, వారికి వసతి చూపించవలసిన సమస్యను పరిష్కరించే నిమిత్తం ఈ కొత్తపద్ధతి డిగ్రీ తరగతులను ప్రవేశపెడుతున్నట్లు విశ్వ విద్యాలయ ఉపాధ్యాక్షుడు శ్రీ టి. యం. అద్వానీ తెలిపారు.

విజయవాడ వైద్యసంఘం కార్యాలయ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇటీవల శంఖుస్థాపన జరిపారు.

భద్రాచలం వీధులో ఇసుక మేటలు

వరదబాధితులకు రాజమండ్రి ప్రజా సంస్థల సహాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

రాజమండ్రి, సెప్టెంబరు 20: భద్రాచలేశ్వరం ఆనకట్టపై నేటి మధ్యాహ్నం గోదావరి నీటిమట్టం 55.1 అడుగులున్నది. అంటే గత 24 గంటలలో 8 అడుగుల కంటే ఎక్కువగానే తగ్గింది.

భద్రాచలంలో వరదనీరు తీసింది. అయితే గోడ్లన్నీ 2 అడుగుల ఇసుక మేటలమయమైనవి. ఉద్యోగులూ, ప్రజలూ కాంగ్రెసు శ్రమదాన కార్యకర్తలూ గోడ్లను శుభ్రంచేస్తున్నారు.

ఈవరదల కారణంగా ఇండ్లు పడిపోయిన వారికి వెంటనే సహాయం చేయిస్తామని తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ బి. ప్రతాపరెడ్డి హామీయిచ్చారు. అవిధంగా ఉద్యోగులను ఆదేశించారు. అయితే ఇండ్లు పడిపోయిన వారి లేమీ ఇంత వరకూ రాలేదు.

వరద బాధితుల సహాయానికి రాజమండ్రిలో యేర్పాటైన 8 కేంద్రాలలో దాదాపు 6,000 మందికి రేపూ ఎలుండీ ప్రభుత్వం భోజనం పెడుతుంది. దాదాపు రు 6 వేలు అవుతుంది.

పురపాలక సంఘమూ, రెడ్ క్రాస్ సంఘమూ, రోటరీ క్లబ్, తూర్పు గోదావరి కేంద్ర వరద బాధితులసహాయ సంఘమూ, మార్వాడీలూ, మూడు వ్యాపారస్థుల సంఘమూ నిర్వాసులకు ఇంతవరకూ భోజనం పెడుతున్నవి. రాజమండ్రి పురపాలక సంఘం రు 5,000 విరాళంగా ఇచ్చింది. కేంద్ర వరద బాధితుల సహాయసంఘం రు 3,000 విరాళంగా ఇచ్చింది. నుదురాసు నివాసి శ్రీ సుందరిలాల్ సమాతో, విజయవాడ నివాసి శ్రీ అశ్విత్రనారాయణ 10 బస్తాలబియ్యం విరాళంగా ఇచ్చారు. పట్టణంలోని పల్లపుప్రాంతాలలో వరదనీరు తీసేదాకా నిర్వాసుల సహాయ శిబిరాలను బహుశా నిర్వహిస్తారు. నిర్వాసుల సహాయానికి ఇంతవరకూ రు 11,000 విరాళంగా వచ్చినవి. నేటి మధ్యాహ్నం పన్నెండింటికి రాజమండ్రి రైలువంతెనవద్ద గోదావరి నీటిమట్టం 50.9 అడుగులున్నది. ఒకటి రెండు రోజులలో గోదావరి మామూలు స్థితికి వస్తుందని అధికారుల అభిప్రాయం.

అధికారుల కృషి

నరసాపురం, సెప్టెంబరు 20: నరసాపురం ఎనుగువాని లంకకు వద్దగోదావరి కరకట్టలను కాపాడేందుకు ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ బి. ప్రసాదరావు, రామచంద్రపురం డివిజనల్ ఇంజనీరు శ్రీ కె. కృష్ణమోహనరావు, నరసాపురం నిర్మాణశాఖ సూపరింటెండెంటు శ్రీ వై. జగన్నాథరావుగారలు చేపట్టిన కృషి ప్రశంసనీయమైనది.

సుమారు 3000 మంది నిర్వాసులకు రెండు రోజులనుంచీ నరసాపురం బియ్యంమిల్లు యజమాని శ్రీ కురిసేటి రామకృష్ణమూర్తి భోజనం పెడుతున్నారు. వరదప్రమాదాన్ని నిరోధించేందుకు అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ సోమశేఖరి, రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ నిక్కోడెమస్, పబ్లిక్ వర్క్సు శాఖ ఉద్యోగులూ, పోలీసులుకూడా శాయశక్తులా కృషిచేశారు. స్వ. వి.

లిపి సంస్కరణ సంఘం సమావేశం

హైదరాబాద్, సెప్టెంబరు 19: లిపి సంస్కరణ సంఘం అయిదవ సమావేశం ఈనెల 15, 16 తేదీలలో ఆంధ్ర సారస్వత పరిషత్ కార్యాలయంలో జరిగింది.

నివేదిక ముసాయిదాను తయారుచేసే విషయం చర్చించి ప్రత్యేక ఉపసంఘ సభ్యులు శ్రీ గడియారం రామకృష్ణశర్మ, శ్రీ గిడుగు రామమూర్తిగార్లు సూచనలను సమోదు చేశారు.

చిత్తూరు జిల్లాలో క్షామ పరిస్థితులు

శ్రీ పి. రాజగోపాల నాయుడు విజ్ఞప్తి

మదనపల్లి, సెప్టెంబరు 19: చిత్తూరు జిల్లాలోని వివిధ తాలూకాలలో వర్షాభావంవల్ల పంటలు బాగా దెబ్బతిన్నాయనీ, ప్రజలు తిండిగింజలు లేక, త్రాగటానికి నీరులేక చాలా ఇబ్బంది పడవలసి వస్తోందనీ, ఇటీవల జిల్లాలో పర్యటించివచ్చిన శాసనసభ్యుడు శ్రీ పి. రాజగోపాలనాయుడు ప్రకటించారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వం వెంటనే శిస్తు వసూళ్ళు నిలిపివేయాలనీ, రైతులకు అన్నిరకాల ఋణాలు మంజూరు చెయ్యాలనీ, ఆయన విజ్ఞప్తి చేశారు.

క్షామ పరిస్థితులను వివరిస్తూ శ్రీ రాజగోపాలనాయుడు చేసిన ప్రకటనలో ఇలా ఉంది: "చిత్తూరు తాలూకాలోని అన్ని ఫిర్కాలలోను పైరులన్నీ ఎండిపోయాయి. రైతులు పనిపాటలు లేకుండా నిరుద్యోగులుగా ఉన్నారు. త్రాగడానికి నీరుకూడా సరిగ్గా లభించటంలేదు. పేదప్రజలు చాలా ఇబ్బంది పడవలసి వస్తోంది. పలమనేరు, పుంగనూరు, మదనపల్లి తాలూకాలలో మెట్ట పైరుగూడా దెబ్బతిన్నాయి. బావులలో నీరులేక, వాటికింద సాగు అయ్యే పైరులు వాడిపోతున్నాయి. రాయలుపేట ఫిర్కా పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. వాయలపాడు తాలూకాలో కూడా పరిస్థితి ఇలాగే ఉన్నదని తెలిసింది."

"పరిస్థితులు ఇంతదారుణంగా ఉన్నాయి కనుక శిస్తు వసూళ్ళు ఋణాలు వసూళ్ళు ఇంతపరకు నిలుపలేగు. పేదలకు పనులు కల్పించడానికి ఏకాన్యాక్రమం ప్రారంభించకోరు త్రాగడానికి నీరులేక ప్రజలు నానా ఇబ్బంది పడుతున్నా బావులు లోతుచెయ్యడానికి సబ్సిడీలు మంజూరు కావటంలేదు."

ఇకపైనా ప్రభుత్వం ఏహాయక శిబిరాలను ఏర్పాటు చెయ్యాలనీ, కనీసం జిల్లా సహకార క్రయ విక్రయ సంఘం ద్వారా సైనా ధాన్యం తెప్పించి అవసరమైన చోట్ల చౌకగా అమ్మించాలనీ, పశుగ్రాసం విక్రయానికి గుడాణాలు ఏర్పాటు చెయ్యాలనీ, శ్రీ రాజగోపాలనాయుడు సూచించారు.

శ్రీ రాజగోపాలనాయుడుతోపాటు పత్రికా రచయిత శ్రీ కె. సభా కూడా జిల్లాలో పర్యటించారు.

శ్రీ టి. సి. రాజన్ ప్రకటన

రాయలపేట సెప్టెంబరు 14: గత మూడుమాసాలుగా జిల్లాలో వర్షం పడకపోవటం వల్ల, చేలలో చల్లిన విత్తనాలు మొలకలెత్తలేదనీ, కొన్నిచోట్ల మొలకలెత్తినా ఎండిపోయాయనీ, జిల్లా స్వతంత్రపార్టీ పనితీరు కర్త శ్రీ టి. సి. రాజన్ ప్రకటించారు.

రైతులు ఒకవైపున తిండి గింజల కోసం పశుగ్రాసం కోసం నానా అంటాలు పడతుంటే, మరోవైపున అధికారులు శిస్తులకోసం వత్తిడి చేస్తున్నారనీ, పుంగనూరు, పలమనేరు, మదనపల్లి తాలూకాలలో పైరులు పూర్తిగా ఎండిపోయాయనీ శ్రీ రాజన్ వివరించారు.

పంచాయతీ ఎన్నికలు

ఆత్మకూరు

నెల్లూరుజిల్లా ఆత్మకూరు మేజరు పంచాయతీ అధ్యక్షుడుగా శ్రీ కుండాల వెంకటరమణారెడ్డి ఎన్నికైనారు.

అల్లూరు

అలూరు మేజరు పంచాయతీ అధ్యక్షుడుగా శ్రీ చిట్టమూరు సుబ్బరామిరెడ్డి ఎన్నికైనారు.

బుచ్చిరెడ్డిపాలెం

బుచ్చిరెడ్డిపాలెం మేజరు పంచాయతీ అధ్యక్షుడుగా శ్రీ మేకపాటిగోపాలకృష్ణారెడ్డి ఎన్నికైనారు.

తణుకుతాలూకా

తణుకు తాలూకా కలంగి మేజరు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ బలిజేపల్లి రామకోటి వెంకట్రావు ఎన్నికైనారు. సభ్యులుగా తాళ్ళకిందివారు ఎన్నికైనారు: శ్రీయుతులు తుమ్మలపల్లి రామలింగేశ్వరస్వామి, కుస్కోత్తి ఆంజనేయులు, గాదిరాజు నరసింహరాజా, కోలా వీరన్న, కొదకొని అర్జునుడు, ఎస్. లక్ష్మణశేషి, ఓదూరి వీరభద్రరావు, కోసెల చిన్నవెంకన్న, బి. దత్తాత్రేయులు, తాటిపాక వీరన్న గారలు.

మండపాక

మండపాక మేజరు పంచాయితీఅధ్యక్షుడుగా శ్రీ బలుసు కేవన్న ఎన్నికైనారు. సభ్యులు - శ్రీయుతులు యర్రమిల్లి సూర్యనారాయణమూర్తి, పెండ్యాల బ్రహ్మన్న, నిడిదవోలురామన్న, సాతులూరి సుభద్రాచార్యులు, పోపాటి వీరన్న, బలుసు గణేశ్వరరావు, శ్రీమతి ఎజెర్ల ఇస్తేరమ్మగారలు.

దువ్వ

గుమ్మ మేజరు పంచాయతీ సభ్యులుగా ఈ క్రిందివారు ఎన్నికైనారు: శ్రీయుతులు కొప్పిశెట్టి చంద్రరావు, ముళ్ళపూడి వీర్రాజు, పక్కా సుబ్బయ్య, వల్లూరి విశ్వనాథం, ఇందుకూరి సూర్యనారాయణరాజు, దాసరి వెంకటరత్నం, మొమ్మిగేటి వీరపల్లేశ్వరరావు, శ్రీమతి రుద్రా బాలాంబగారలు.

నందిగామ

కృష్ణాజిల్లా నందిగామ మేజరు పంచాయతీ అధ్యక్షుడుగా డాక్టరు సుంకర సుబ్బారావు ఎన్నికైనారు. మహిళల ప్రతినిధిగా శ్రీమతి వేముల సీతాబాయి ఎన్నికైనారు.

బ్రాంచి ఆఫీసు: తులసీబాయ్ బిల్డింగ్, మొదటి అంతస్తు, 17 పైక్రాఫ్ట్స్ రోడ్, మద్రాసు-5.





తేలిక
వాయిదాలపై
ఎక్కువ దర
చెల్లించకుండానే కొనండి

● ఇంతకు ముందెన్నడూ ఇలాంటి సౌకర్యం కలిగించబడలేదు

* ఈ ఏర్పాటు 1959 డిసెంబరు 31 వ తేదీ వరకే వుండును
* మీరు ఎంత తొందరగా కొంటే వాయిదా మొత్తం అంత తక్కువగా వుండును.

ఇతర వివరాలకోసం మీ సమీపంలోగల ఉషా పంకాల వ్యాపారిని కలుసుకోండి

ఉషా సుకొని నిశ్చింతగా వుండండి

జే ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్.

ఏజెంట్లు: మెసర్స్ ఏజెంట్సు & డిస్ట్రిబ్యూటర్సు ప్రైవేట్ లిమిటెడ్, 120, అర్మీనియన్ వీధి, మద్రాసు-1.

నిజాం ధర్మనిధి కార్యదర్శిపై కోర్టు ధిక్కార నేరం

హైకోర్టులో అర్జీ దాఖలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 18:— నిజాం ధర్మిక సలహాదారు ఖాన్ బహదూర్ సి. బి. తారపోరివాలాపై కోర్టు ధిక్కార నేరం ఆరోపిస్తూ తగు చర్య తీసుకోవాలని శ్రీ సయ్యద్ అజీజుద్దీన్ హైకోర్టులో దాఖలుచేసిన దరఖాస్తును ప్రవేశపెట్టనుని శ్రీ తారపోరివాలాకు ఒక తాఖీదును ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, న్యాయమూర్తి మహమద్ అహమద్ అన్సారిగారలు పంపించారు.

శ్రీ తారపోరివాలా నిజాం నవాబు ఏర్పాటు చేసిన కుర్కోట్ల 11 లక్షల ధర్మనిధికి కార్యదర్శి. శ్రీ అజీజుద్దీన్ తమ దరఖాస్తులో ఇలా పేర్కొన్నారు:

"నేను, మరొకరు నీటి నివిల్ కోర్టులో శ్రీ తారపోరివాలాపై కొన్ని ఆరోపణలు చేస్తూ ఒక దరఖాస్తు దాఖలు చేశాం. నిధి తాలూకు వివరాలు తెలుపమని, లెక్కలు చూపించమని అందులో కోరాం. నిధి దుర్వినియోగం, అక్రమ నిర్వహణ గురించిన సంఘటనలు కూడా పేర్కొన్నాం. ధర్మకర్తలపై కూడా ఇట్టి ఆరోపణలే చేసివున్నాం."

"కాని మాకు ఈనిధిలో ఎటి ప్రమేయమూ లేదన్న పాపంతో నీటినివిల్ కోర్టువారు మాదరఖాస్తును కొట్టివేశారు. దానిపై హైకోర్టుకు అప్పీలు చేసుకున్నాం. ఇది పరిశీలనలో ఉన్నది."

"ఈలోగా జూలై 10 వ శ్రీ తారపోరివాలా నిధి పనిచేస్తున్న తీరు, మీరులు సొమ్ముకురించి ఒక నివేదికను ప్రచురింపజేశారు. ఇలా ఒక దిన పత్రికలో ప్రచురించటం మా ఆరోపణలు నిజాయితీని శంకించటానికి, పనికిమాలినవిగా ప్రజల దృష్టికి తేవటానికి తోడ్పడుతుంది. పైగా ధర్మకర్తలు, కార్యదర్శి. మంచివారని, అంతా సద్వినియోగ పరుస్తున్నారని, ఒక పదిళ్ల ప్రాయం కలిగిన వారుకు కూడా ఈ ప్రచురణ వీలు కలిగిస్తున్నది. అంతేకోర్టువారి పరిశీలనలో యథావస్తు వ్యవహారం వుండగా, కోర్టు తీర్పు రాకముందే కోర్టును ధిక్కరించడమే అవుతుంది."

"అసలు ఈప్రచురించిన నివేదికలో సగం నిజం, సగం అబద్ధం. అన్ని అంశాలు ఇతమిత్థంగా వున్నాయి. కోర్టులో శ్రీ తారపోరివాలా ప్రతివాదిగా ఉండి కూడా ఒక ప్రముఖ దినపత్రికలో ఇలా ప్రచురింప జేశారంటే కేవలం ప్రచారపు పెత్తుగాడే గాని మరొకటి గాదు. కనుక కోర్టు ధిక్కారానికి పాల్పడిన ప్రతివాదిపై తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను."

ఎప్పుడూ ఒక

క్యాప్స్టన్

అందుబాటులో ఉంచుకోండి



విల్స్ క్యాప్స్టన్‌ను కొనండి అవి అత్యుత్తమముగా తయారుచేయబడినవి.

CAP/369

ది ఇంపీరియల్ టొబాకో కం. ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి ప్రకటన

సర్వదా ముందంజ



ది మఫత్‌లాల్ ఫైన్ స్పిన్నింగ్ & మాన్యుఫాక్చరింగ్ కం. లిమిటెడ్ నవ్‌సారి

గంటల పంచాంగం

విశ్వావసునామసం॥ భాద్రపద బ॥ పంచమి 1959 సం॥ సెప్టెంబరు 22 మంగళవారం
సం॥ ఫలదము 13 54 కృత్తిక 28-26
వర్జ్యం 9-58 ల 11-45 కు.
బ॥ షష్ఠి సెప్టెంబరు 23 బుధవారం
బు॥ షష్ఠి 16-22 రోహిణి రా 2-25
వర్జ్యం 17-25 ల 19-18 కు.

ఆంధ్రపత్రిక
ఒకరోజువి యెనరంచిని
వరవర ఉత్పత్తియను తన సువంబున కగు రా
జోత్సవంబు పని పీయుటకిని
నవరాత్రుమను వరమధర; పత్రమల శెల్లన్
(మహాభారతము)
విశ్వావసునామసం॥ భాద్రపద బ॥ పంచమి
మంగళ వారం

ఆహార మండలాలు

1957 జులైలో ఆహారమండలాలు ఏర్పాటుచేసినప్పటి పరిస్థితులకు ఇప్పటి పరిస్థితులకు ఏమీసంబంధమే లేదు. ముఖ్యంగా మద్రాసు, మైసూరు, కేరళ కొత్తరాష్ట్రాలు కావడంవల్ల, వాటి కొరతను ఆంధ్రప్రదేశ్‌లోని మిగులు ధాన్యంతో తీర్చవచ్చుననే ఉద్దేశంతో దక్షిణ మండలాన్ని ఏర్పాటుచేశారు. తర్వాత మద్రాసు మిగులు రాష్ట్రం అయింది. మద్రాసు ప్రభుత్వం చేస్తున్న లెక్కల ప్రకారం ఈ సంవత్సరం రాష్ట్ర అవసరాలన్నీ తీరిపోగా ఇంకా ఒక లక్షా 44 వేల టన్నుల ధాన్యం మిగలవచ్చునని తేలుతున్నది.

మొదట ఈ ఆహారమండలం ఏర్పాటుచేసినప్పుడు మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలు మూడింటికి కావలసిన బియ్యం 4 లక్షల టన్నులు వుంటుందని లెక్కవేశారు. ఇందులో మైసూరుకు 50 వేల టన్నులు, మద్రాసుకు లక్షటన్నులు, కేరళకు 4 లక్షల టన్నులు ఆంధ్రప్రదేశ్ నుంచి సరఫరా అయ్యేట్లు చూడాలని అనుకున్నారు. ఇప్పుడు ఒక్కమద్రాసు మినహా తక్కిన రెండు రాష్ట్రాల అవసరాలు 1957 కంటె రెట్టింపు అయినట్లు ఆ ప్రభుత్వాల అంచనాలవల్ల తెలుస్తున్నది. మైసూరు ప్రభుత్వం ఇకమీద సాలుకు 2 లక్షల టన్నుల బియ్యంతమకు సరఫరా చేయించవలసిందని కోరుతున్నవంటే దానిలో ఆశ్చర్యపడవలసిన అవసరం ఏమీలేదు. మైసూరు రాష్ట్రంగాని, కేరళ రాష్ట్రంగానిఅధికాహారోత్పత్తికి ఈ రెండు సంవత్సరాలలో ఏవిధమైన కృషీ చేయనందువల్ల ఏర్పడ్డ పరిస్థితికి ఆంధ్రప్రదేశ్ మద్రాసు రాష్ట్రాలను బాధించడం కేంద్రప్రభుత్వానికి భావ్యంకాదు.

మొన్నమద్రాసులోమాట్లాడుతూ కేంద్ర ఆహారమంత్రి శ్రీ పాటిల్ దక్షిణ ఆహారమండలాన్ని విభజించడానికి తమ అయిష్టతను ప్రకటించారు. అందుకు కొన్ని కారణాలుకూడా చేశారుగాని అవి అంత సమర్థనీయమైనవిగా కనుపించవు. దేశం అంతా ఒక్కటే మండలం కావాలని, అందరికీ సమంగా ఆహారం దొరకాలని మిగులు రాష్ట్రాలు కొండమీదినుంచి దిగిరాలేదని వారు వాదించారు. ఈ వాదనలవల్ల అసలు పరిస్థితి విశదంకావడంలేదు. అంతేకాక తమకు ప్రత్యేక మండలాలు కావాలని ఆంధ్ర, మద్రాస్ రాష్ట్రాలుచేసిన అభ్యర్థనలకు, చూపిన ప్రతిపత్తులకు సమాధానం చెప్పినట్లు కూడా శ్రీ పాటిల్ మాటలు కనిపించడంలేదు. పోతే వర్తకులకు, రాష్ట్రప్రభుత్వాలకు మధ్య వైమనస్యాలు తెచ్చిపెట్టే ఎత్తుమాత్రమే శ్రీ పాటిల్ వాదంలో కనుపిస్తున్నది.

ఆంధ్ర రాష్ట్రంకాని, మద్రాసు రాష్ట్రంకాని తమకు ప్రత్యేక ఆహారమండలాలు కావాలని కోరుతున్నవంటే అందులో అర్థం లేకపోలేదు. ఈ రెండు రాష్ట్రాలలో పంటలు పెరిగినా ధరలు తగ్గడంలేదు; ధరలు పెరిగినట్లు కన్పిస్తున్నా రైతుకు గిట్టుబాటుధర ముట్టడంలేదు. ప్రత్యేక ఆహారమండలం అంటూ లేకపోవడంచేత కేంద్రప్రభుత్వం, కేరళప్రభుత్వం ఇంకా ఇతరులు మార్కెట్‌లో ప్రవేశించి ధాన్యం బేరం చేస్తున్నందువల్ల పరిస్థితి మరీ విషమించి రాష్ట్రప్రభుత్వానికి ధాన్యసేకరణ సాగించే సౌకర్యంగాని, రాష్ట్రంలోకలిగేఎద్దడితట్టుకునే అవకాశంగాని లేకుండాపోతున్నది. దక్షిణ మండలం ఏర్పాటులో ఇన్ని ఇబ్బందులు వున్నందువల్లనే ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సెప్టెంబరు 3-న "ఆంధ్రకు ప్రత్యేక మండలం అవసరంలేదంటే ధాన్యవ్యాపార బాధ్యతలు సైతం మాకు అక్కరలేదు" అని స్పష్టంగా ప్రకటించివున్నారు.

ఆంధ్రకు ప్రత్యేక ఆహార మండలం అంటూ లేకపోవడంవల్ల, ధాన్యం రవాణాను అదుపుచేసే అవకాశంగాని ధరలు కట్టుదిట్టంచేయగల స్థితిగాని ఆఫరికి దొంగరవాణాలక్రింద రాష్ట్రం దాటిపోతున్న 80 వేలటన్నుల బియ్యాన్ని అరికట్టే సావకాశంగాని రాష్ట్రప్రభుత్వానికి లేకుండా పోతున్నది. ఆ యా రాష్ట్రాల పరిస్థితులు ఏమిటో తెలియక పూరికే ప్రసంగాలు చేసినందువల్ల ఈవిధమైన అవకతవకలు సర్దుబాటుకావు? ఈవిషయాన్ని కేంద్రప్రభుత్వం గమనించడం అవసరం. ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేక ఆహార మండలంగా ఏర్పాటుచేయడం అంతకన్నా అవసరం.

ఆంధ్రను ప్రత్యేక ఆహార మండలంగా పరిగణించినందువల్ల వచ్చే నష్టం ఏమిటి? తగుగు రాష్ట్రాలకు కావలసిన దాదాపు 5 లక్షల టన్నుల బియ్యం రాష్ట్రప్రభుత్వం ఇస్తానంటున్నది. దీనితో కేరళ అవసరాలను తీర్చవచ్చు. మద్రాసు ప్రభుత్వం 1½ లక్షల టన్నులు ఇస్తానంటున్నది. దీనితో మైసూరు అవసరాలు తీర్చవచ్చు. మైసూరు కేరళ అవసరాలను, అక్కడపండే పంటలను దృష్టిలో పెట్టుకొని మిగిలిన తగుగును జనాభాదామాషాను లెక్కకట్టితే ఆ రాష్ట్రాలలో ఆ తరుగు 4 లేక 5 లక్షల టన్నులకు మించి వుండదు.

పుష్కలంగా పండుతున్న రోజులలోకూడా తూమబాధలు అనుభవించవలసిన అవసరాన్ని ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాల ప్రజలకు ఎందుకు కలిగించాలి? రెండురాష్ట్రాల అవసరాలు తగిన హద్దుల్లోవుంటే కావలసిన ధాన్యాన్ని ఆంధ్ర మద్రాసు రాష్ట్రాలు సరఫరా చేస్తామంటున్నవి. ఆ రాష్ట్రాలదగ్గర కేంద్రమే మిగులుబియ్యంకొని తరుగు రాష్ట్రాలకు సరఫరా చేసుకోవచ్చు. అప్పుడు ప్రత్యేక మండల నిర్మాణంవల్ల లాభమే గాని నష్టంఎంతమాత్రంవుండదు.

భారత దేశానికి సోషలిజం తగదు

సంపద పంపిణీ బూటకమని రాజాజీ అభిప్రాయం

మద్రాసు, సెప్టెంబరు 21: "ఈ దేశానికి సోషలిజం సరిపడదు. సంపదను పంచిపెడతామనీ, సోషలిజం స్థాపిస్తామనీ కాంగ్రెసుచేస్తున్న ప్రచారం కేవలం తమ దుష్టపరిపాలనను దాచిపెట్టుకోవేందుకు చేస్తున్నపని. స్వతంత్రపార్టీ కేవలం రాజకీయపక్షంకాదు. వ్యక్తిస్వాతంత్ర్యము, వ్యక్తిస్వేచ్ఛలపై జరుగుతున్నదాడిని ఎదుర్కొనుటకు ప్రారంభమైన ప్రజా వెల్లున" అని శ్రీ సి. రాజగోపాలాచారి చెప్పారు.

నిన్న పాయంత్రం తిరువళిక్కేణి సముద్రతీరంలో స్వతంత్ర పార్టీ ఆవిర్భావ సందర్భంగా జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ స్వతంత్రపార్టీ ధనవంతుల పార్టీ అనే విమర్శ కేవలం పిచ్చిప్రలాపం అని కూడా రాజాజీ అన్నారు.

శ్రీ రాజగోపాలాచారి అనేక విషయాలను ప్రస్తావించి ఇంకా ఇల్లా చెప్పారు: "పథకరలో మాకు నల్లజండాలు చూపించారు. నా రాజకీయ జీవితంలో అనేక వ్యతిరేక ప్రదర్శనములను ఎదుర్కొన్నాను. నల్లజండాలంటే నాకు భయంలేదు. పూర్వం నాకు రూపాలులేని పార్టీలు తిమపునికని దృష్టికి తెస్తేందుకు నల్లజండాలను ప్రదర్శించేవి. మధురలో పెద్దపార్టీ ప్రభుత్వంచేస్తున్న కాంగ్రెసుకు చెందినవారు ఈపనికి దిగారు. వారి అనుమతితో ఈ పని జరిగివుండకపోవచ్చు. అయినా ఇది కాంగ్రెసు ప్రాస్వం అయిపోతోందనటానికి నిదర్శనం.

"12 ఏళ్ల పరిపాలన అవంతరం కూడా కొత్తపార్టీ నిర్మాణమును ప్రజలు హర్షిస్తున్నారు. దీనికి కారణం పరిపాలన సక్రమంగా జరుగక అసంతృప్తి ఏర్పడటమే. ఆ అసంతృప్తిని తొలగించుటకు బదులు సోషలిజం అనీ, సంపదను పంచిపెడతామంటూ ప్రజలను మభ్యపరుస్తున్నారు. ఈ సోషలిజం మంత్రంవల్ల చింతికాయలు రాలవు. ఎవరికన్యాయం జరుగదు. లాభం అంతకన్నా వుండదు. ఏదో పొరపరిపాలనలో వుండకతప్పదు. పార్టీ పక్షపాతంతో పంపిణీ జరుగక తప్పదు.

కొత్త పరిక్రమలను ప్రజలు స్థాపించగలిగినప్పుడే సంపద పెరుగుతుంది. సంపాదనలో కొంతమిగిల్చి పరిక్రమలో పెట్టుబడి పెట్టుటకు వీలుగా పన్నులు వుండాలి. పన్నులవల్ల వచ్చే అదాయం ప్రజలసౌకర్యాలకు వినియోగం అవ్వాలి. గుబారా జరుగకూడదు. అయితే ఇప్పుడు ఇందుకు భిన్నంగా జరుగుతూ వుంది, అవసరం ఖర్చు ఎక్కువగా వుంది. పరిపాలనా వ్యయం తగ్గించాలంటూ ఇటీవల దేశీయ వ్యవహారాలమంత్రి చేసిన హెచ్చరిక ఇందుకు నిదర్శనం. 15 పైంకింగ్ విమానాలు ఊరికేవున్నట్లు, ఢిల్లీ రాష్ట్రం నుంచే రు 10 కోట్లు పన్నుబకాయి వున్నట్లు వార్తలు విన్నాం. ఇటువంటి వాగ్దానాల ప్రజలలో అసంతృప్తి ప్రబలం అవుతోంది. పారిశ్రామికంగా వెనుకబడిన మధ్య ఆసియాకి కేంద్రాల ఏర్పాటుకు ఇంగ్లండు, అమెరికాలతో పోటీపడవలసిన అవసరం లేదు. ఇటువంటి లోపాలను చూపిస్తేగాంగే కొత్తపార్టీ ఏర్పడింది.

బలమైన ప్రతిపక్షం వుండాలనిఅనే వారికి కొత్తపార్టీ ఏర్పడగానే దానిని విమర్శించటం ప్రారంభించారు. చందాలతోపాటు ధనవంతుల గుమ్మాల్లో పడిగాపులు పడివుండేవారు కొత్తపార్టీని ధనవంతుల పార్టీ అని విమర్శిస్తున్నారు. కాంగ్రెసుపార్టీకి ముందు నుండి రు 2½ లక్షల విరాళం ముట్టినట్లు ఆ వ్యవహారంలో బయటపడింది. ముందాదగ్గర కాంగ్రెసు చందాలు తీసుకుంటున్నదని శ్రీ నెహ్రూ అన్నారు. దీనిని బట్టి ఏది ధనవంతులపార్టీయో ప్రజలే నిర్ణయించగలరు. కొత్తపార్టీ నిర్మాణమునకు ప్రధాన పుగుపుడను నేనే. ధనవంతుల మేలుకే అయితే నేను ఈ పనికి పూనుకొని వుండేవాడినికాగాను. అంతేకాక ఈ పార్టీవలన బీదలకు ప్రయోజనం లేదని తెలిస్తే నేను అక్కడవుండను. కొద్దిమంది ధనవంతులు వున్నంతమాత్రాన దానిని ధనవంతులపార్టీ అనటం సబబుకాదు. పలర్వేపన్ని ప్రోత్సహిస్తే శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్ మీద చర్యతుదిగిన ప్రభుత్వం ఇప్పుడున్న వారని, లేనివారని చెప్పి వర్గపోరాటాన్ని ప్రోత్సహిస్తున్నారు. కంచే చేను మేస్తున్నది. కావాలంటే పన్నులు వేసుకోవచ్చును. ఒకరినందను తొలగించటం ధర్మవిరుద్ధం. రాజ్యాంగ విరుద్ధం. ధర్మసంస్థాపన లక్ష్యంతో ఏర్పడిన స్వతంత్రపార్టీని బలపర్చి బలపందిగా ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాను" అన్నారు.

అంతకుముందు శ్రీయస్. జి. రంగా, శ్రీ బి. రామచంద్రారెడ్డి, ఎస్. ఎస్. మరిముత్తస్వామి, కె. యం. సుబ్రహ్మణ్యం మాట్లాడారు. సభకు డాక్టరు యం. సంతానం అధ్యక్షతవహించారు.

శ్రీయస్. జి. రంగా ఇల్లాచెప్పారు: "స్వతంత్రపార్టీ ప్రస్తుతం ఏంప్రాంలోనూ అధికారంలో లేకపోయినా ప్రభుత్వానికిమించిన బలంగల రాజాజీ మాపార్టీకి నాయకుడుగా వుండటం అదృష్టం. ఈరాష్ట్రపరిస్థితి సంఘటనల గమనదర్భమున చైనాకు రాజాజీ ఇచ్చినసలహా సర్వప్రపంచ హర్షిపాత్రం పొందింది. ప్రతిపక్షం ప్రాకులాడక ప్రపంచ శాంతికోసం కృషి చేయవలసిందిగా అగ్రరాజ్యనాయకులకు మూడేళ్ళనాడే రాజాజీ సలహా ఇచ్చారు. మంచిదూరదృష్టిగల మహారాజకీయ నేత పార్టీ సంస్థాపకులవటం ప్రజలు హర్షించదగలరని ఆశిస్తున్నాను"

ఆహారకొరత, ధరల పెరుగుదలలు గూర్చి చెప్పుతూ కంట్రోళ్ళే ఆహారకొరతకు ప్రధానకారణంఅని శ్రీరంగా చెప్పారు. ద్రవ్యోల్బణంవల్ల ధరలు పెరిగాయని అన్నారు. దీనికితోడు చెల్లించలేనంతగాఋణం పెరిగిపోతోందనీ, ఋణగ్రస్తమైనదేశం పైకిరాజాలదనికూడా రంగా చెప్పారు.

శ్రీ బి. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈనాడు కాంగ్రెసు ప్రజావిశ్వాసం కోల్పోయిందనీ అందువలన కొత్తపార్టీలు పుట్టటానికి అవకాశం ఏర్పడిందనీ అన్నారు.

డాక్టరు సంతానం అధ్యక్షోపన్యాసంలో స్వాతంత్ర్య పోరాటానికి చరిత్రలో లభించినట్లే స్వతంత్రపార్టీ అవతరణనుకూడా లభించగలదనీ, భూదానానికి గరిష్టపరిమితి నిర్ణయించి సంతమాత్రాన అసమానత్వం తొలుగుతుందనుకోవటం భ్రమ అనీ అన్నారు.

శ్రీ రంగస్వామి తేవార్ వందనము లర్పించారు.

"తాతకు దగ్గులు నేర్పకండి!"

సభలో గలభా: కృశ్చేవ్ మందలింపు

న్యూయార్క్, సెప్టెంబరు 18: న్యూయార్క్ వాణిజ్యవేత్తలమండలి గత రాత్రి విందు జరిపినసందర్భంలో కొంత గలభా చేసిన 2,000మంది అమెరికా వణిక్సముఖాలను రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ కొపగించి వారు ప్రశాంతంగా వుండేటట్లు చేశారు. తాను చెప్పిన సమాధానాలు వినకుండా ఏకటాకీగా ప్రశ్నలు వేస్తుంటే సభ నుంచి వెళ్ళిపోగలనని శ్రీ కృశ్చేవ్ హెచ్చరించడంతో చీనా చీటుక్కుమంటే విని పించే నిశ్శబ్దం ఏర్పడింది.

"తాతకు దగ్గులు నేర్పకండి. అరుపులతో నన్ను అదిలించలేరు. నా మాటకు అడ్డుతగులకుండా వుండడం పాటి మర్యాద అయినా మీరు చూపాలి. నేను యాచించడాని కేమీ రాలేదు. అమెరికా అధ్యక్షుని అతిథిని. ఒక మహాదేశం ప్రతినిధిగా, అట్లాంటిక్ మహా విప్లవం సాగించిన వీరాధివీరుల ప్రతినిధిగా వచ్చాను" అని కృశ్చేవ్ గట్టిగా చెప్పారు.

తపతీనదివరదలో 120 మంది మృతి

50 గ్రామాల ముంపు: వేలాది ఇళ్ళు నేలమట్టం

అహమ్మదాబాదు, సెప్టెంబరు 20: తపతీనది వరదలలో సుమారు 120 మంది మరణించి ఉంటారని నిన్నటివరకు చేరిన వార్తలవల్ల తెలుస్తోందని రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ ఆర్. యం. పారిక్ నేడు ఇక్కడ చెప్పారు.

నదికి ఇరుప్రక్కల ఉన్న జాలరులు తాలూకాలలోను 50 గ్రామాలకు పైగా బాగా దెబ్బతిన్నాయనీ, వేలాదిఇళ్లు నేలమట్టం కలిగినట్లు తెలియవచ్చిందనీ ఆయన తెల్పారు.

వరదలవల్ల పంటలకు, ఆస్తులకు ఎంతనష్టం సంభవించిందీ ఇంకొక వారం రోజులు గడించిన తరువాతగాని ఖచ్చితంగా చెప్పటానికి వీలుకాదని శ్రీ పారిక్ అన్నారు. సహాయ కార్యక్రమాలకోసం రాష్ట్రప్రభుత్వం అప్పుడే రు 12 లక్షల 50 వేలు మంజూరు చేసిందనీ, ఈ ప్రమాదంలో ఎంత నష్టం వచ్చిందీ తెలిసినతరువాతి మరికొంత సహాయం అభింపజేసే విషయం పరిశీలించగలదనీ చెప్పారు.

భార్యను ముగ్గురు పిల్లలను పోగొట్టుకున్న వ్యక్తి

సూరత్, సెప్టెంబరు 18: తపతీనదివరదల్లో తాను, తనభార్య, ముగ్గురుపిల్లలు, ఒక చెట్టుమీద దిగబడి పోయామనీ, అయితేవారిప్పుడు కనిపించటంలేదనీబహుశావారు మరణించి ఉంటారనీ, వరదలు నుంచి సైనికులు రక్షించి బయటపడ్డ ఒక వ్యక్తి తెలియజేశాడు.

లాస్ ఏంజెల్స్ మేయర్‌తో సోవియట్ ప్రధాని ఘర్షణ

అమెరికా నుంచి వెళ్లిపోతానని కృశ్చేవ్ బెదిరింపు: హాలీవుడ్‌లోకూడా వాగ్వాదం

లాస్ ఏంజెల్స్, సెప్టెంబర్ 20: రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ నేడిచ్చిన విందునుంచి ఉత్సాహంగా వెళ్ళాలనుకొన్నారు. తిన అమెరికన్ పర్యటనను విరమించుకొని స్వదేశానికి వెళ్ళిపోగలనని గత రాత్రి ఆయన చేసిన బెదిరింపు ఆయన వెంట వ్యవహరిస్తున్న అమెరికన్ అధికారులకు చాలా విరక్తిని కలిగించింది.

లాస్ ఏంజెల్స్ మేయరు వారిస్ పాల్మర్ రష్యా ప్రధానికి చేసినవిందులో స్వాగతం చెబుతూ "కమ్యూనిజం చివరకి కేపిటలిజాన్ని పూడ్చి పెడుతుంది" అని ఇదివరలో శ్రీ కృశ్చేవ్ చేసిన ప్రకటనను ఉదాహరించడంతో, రష్యా ప్రధానికి కోపం వచ్చింది: శ్రీకృశ్చేవ్ లాస్ ఏంజెల్స్‌నుంచి ప్రత్యేక రైలు మీద నేటి రాత్రి వెళ్ళిపోతున్నప్పుడు విడ్కోలు చెప్పడానికి మేయరు రైలు స్టేషన్‌కు రాలేదుకూడా.

ఈసంఘటనలను గమనిస్తున్న పరిశీలకుల దృష్టిలో ఒకే ఒక ఆశాభావం కనిపిస్తున్నది. అదేమంటే ఈ విందు ఉద్రేకంతో ప్రసంగించిన శ్రీకృశ్చేవ్ చివరకు పట్టుదలగా, ఉద్రేకాన్ని అణచుకొని, శాంతంగా ప్రసంగించడం.

రష్యా ప్రధానితో స్పెషల్ రైలు శాన్‌ఫ్రాన్సిస్‌కో దశకు బయలుదేరుతూ వుండగా, ఆయనతో ప్రయాణం చేస్తున్న అమెరికన్ అధికారులు,రష్యా ప్రధాని ఉల్లాసంగా వున్నట్టు కనిపిస్తున్నదని చెప్పారు.

గత రాత్రి జరిగిన విందులో శ్రీ కృశ్చేవ్ ముందుగా వ్రాసుకు వచ్చిన ప్రసంగం చదవడం పూర్తి అయిన తరువాత మేయరు వారిస్ చేసిన విమర్శ మీద విరుచుకుపడ్డారు: ఏ పరిస్థితులలో కమ్యూనిజం కేపిటలిజాన్ని పూడ్చిపెట్టగలదని తాను చెప్పి వున్నదీ అమెరికాకు వచ్చిన వెంటనే తాను వివరించివున్న సంగతి చెప్పారు. "ఈ దేశంలో మేయర్లు బహుశా పత్రికలు దగుపుతూ వుంటారనే నమ్ముతున్నాను." అని కూడా అన్నాడు. అమెరికా, రష్యాలమధ్య స్నేహసుహృద్భావాలు మరింతగా హెచ్చాలనే తాను చెబుతున్న నివయాలు తీవ్రంగా పరిణమించినప్పుడు; తాను "మూటముల్లె కట్టుకొని" స్వదేశానికి వెళ్ళిపోగలనన్నాడు. కమ్యూనిజం చివరకు కేపిటలిజాన్ని పూడ్చి పెట్టగలదని తాను నిదివరలో చెప్పిన జోస్యం సంగతిని గురించి శ్రీ కృశ్చేవ్ ఇలా అన్నాడు:

"అమెరికా ఒలదర్వాలను చూపించడంద్వారా కృశ్చేవ్ కోట్లు చల్లబడేటట్టు చేసి, వణికించాలనే యోచనలో అతనిని (కృశ్చేవ్‌ను) ఇక్కడికి ఆహ్వానించారా అని అప్పుడప్పుడు నాకు అనుపిస్తూవుంది. నిజంగా అదే ఉద్దేశ్యమైనట్లయితే, నే నిక్కడికి రావడానికి 12 గంటల వ్యవధిపోలే, తిరిగిమాదేశం వెళ్లిపోవడానికి పదిన్నరగంటల వ్యవధి చాలు."

కోపంతో మండిపడుతూ, ఎర్రబడిన ముఖంతో శ్రీ కృశ్చేవ్ ఇంకా ఇలా అన్నాడు:—

"నా ఆలోచనలను కొనాలని తలకింకులుగా చూపడానికి జరుగుతున్న ప్రయత్నాలు నాకెంతో ఆందోళన కలిగిస్తున్నాయి. దీనివల్ల ప్రచ్ఛన్న యుద్ధం మరింతగా తీవ్రమై పోవడం తథ్యం. ఈ నాటి ప్రధాన సమస్యమన ఉభయదేశాలమధ్య శాంతి వుంటుందా లేక యుద్ధం జరుగుతుందా అన్నదే.

"మీరు నిరాయుధీకరణకు సిద్ధపడక, ఆయుధ నిర్మాణంలో పోటీలుపడితే మేము ఆ సవాలును ఎదుర్కొనడానికికూడా సిద్ధంగా వున్నాం. మాకూ కొనలసినంత బలం వుంది. ఆధునికమైన ఆయుధ నిర్మాణానికి అనువైన సదుపాయాలుకూడా వున్నాయి: రాకెట్లఉత్పత్తి అంటారా నిరాఘాటంగా సాగిపోగల స్థితివుంది. కేవలం వాగాడంబరంవల్ల ప్రయోజనం లేదు. మనమీద ఈనాడు గురుతరమైన బాధ్యతలువున్నాయి. అలాంటప్పుడు వాగాడంబరానికి పోతూ, ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించవలసిన పరిణామాలను తెచ్చిపెట్టకోవడం కొనలదు."

ఈవిధంగా మేయరుచేసిన విందులో వాస్యుద్ధానికి దిగడంమాత్రమేకాక ఈరోజు అర్ధరాత్రి హాలీవుడ్ చలనచిత్ర నిర్మాతలు, ఒక ఫిల్ము స్టూడియోలో చేసిన విందులోకూడా శ్రీ కృశ్చేవ్ ఒక చలనచిత్ర నిర్మాతతో వాదోపవాదానికి దిగారు.

కొటీశ్వరుడైన చలనచిత్ర నిర్మాత స్పయిరాస్ స్కౌరస్‌తో అమెరికాలో నిరుద్యోగ సమస్యను గురించి శ్రీ కృశ్చేవ్ వాదానికి తలపడారు.

వ్యంటియత్ సెంచరీఫాక్స్ అధిపతి శ్రీ స్కౌరస్, అమెరికా ఆర్థిక వ్యవస్థను సమర్థిస్తూ, గ్రీస్‌నుంచి ఒక చిల్లిగవ్వకూడా లేకుండాపంచివ్వని తాను ఇంతిఉన్నతిస్థాయికి వచ్చేఅవకాశాన్ని ఈ ఆర్థికవ్యవస్థ కలిగించిందని ఉదాహరించారు.

దీనికి సమాధానంగా శ్రీ కృశ్చేవ్ ఇలా అన్నారు:

"నేనుకూడా నడవడం అలవాటైనప్పటినుంచి పనిచేయడం ప్రారంభించాను. కొంతకాలం గొడ్లకాపరిని. 15 సంవత్సరాల వయస్సు వచ్చేవరకు ఆలమందలను కాశాను. ఆ తరువాత ఒక ఫ్యాక్టరులో జర్మనీ దేశస్థునిదగ్గర పనిచేశాను. పిమ్మట ఫ్రెంచివారికి చెందిన బొగ్గుగనులోను, బెల్జియంవారికి చెందిన రసాయనిక పదార్థాల ఫ్యాక్టరీలోను పనిచేశాను. ఇక్కడ ఈనాడు మహత్తరమైన సోవియట్ దేశపు ప్రధానిగా వున్నాను. గీసుకేకీయుడైన సోనకుడా, మీకీ సమాధానం సరిపోగలదా?"

విందు అనంతరం, స్టూడియోలో ప్రత్యేకంగా అమర్చిన సెట్ మీద ఫ్రాంక్ సినిట్రా, షిర్లీమాక్‌లేన్, మేరిస్‌పిలబియర్, లూయీ కోర్డ్ నీలు కలిసిచేసిన ప్రసిద్ధ నృత్యాలను శ్రీ కృశ్చేవ్ తిలకించారు: ఇవి చూస్తూ, నవ్వుతూ, చప్పట్లుకొడుతూ శ్రీ కృశ్చేవ్, పియ్యిమంది ప్రేక్షకులు చూస్తూవుండగా, రంగస్థలంమీదికి వెళ్ళి నృత్యప్రదర్శకులతో కలిసిపోవడం మాచి, ఆయనకు రక్షణగావున్న పోలీసులు కంగారుపడిపోయారు. ఈ ప్రేక్షకులలో గుర్లియాన్‌మాన్‌రో, ఎలిజబత్ టైలర్, ఎడ్డీఫిషర్, డెబీర్ వాల్డ్స్, డేవిడ్ నివెన్, గారీకూపర్ వగైరా ప్రసిద్ధి నటీనటులు వున్నారు.

న్యూయార్క్, సెప్టెంబరు 17: సోవియెట్ యూనియన్‌లో అమెరికా రాయబారిగా లోగడ పనిచేసిన శ్రీ ఎవరెల్ హారిమన్ నేటిరాత్రి శ్రీ కృశ్చేవ్ గౌరవార్థం విందుచేశారు. 80 మంది మితవాద రిపబ్లికన్‌లు విందులో పాల్గొన్నారు. వారితో శ్రీ కృశ్చేవ్ ముచ్చటించారు.

"యుద్ధం మూఢత్వమని మానవులు గ్రహించాలి"

నెహ్రూ హెచ్చరిక: టెహరాన్‌లో భారత ప్రధానికి డాక్టర్ బిరుద ప్రదానం

టెహరాన్, సెప్టెంబరు 20: "సామ్రాజ్యకాంక్ష, విద్వేషం, భీతి యుద్ధానికి ముఖ్యకారణాలు, వీటిని నిర్మూలించాలి. యుద్ధకాంక్ష కలిగివుండడం అవివేకము, మూఢత్వమూననికూడా గ్రహించాలి." అని భారతప్రధాని నెహ్రూ నేడిక్కడ నొక్కిచెప్పారు.

టెలివిజన్‌లో శ్రీ నెహ్రూ గోష్ఠి జరుపుతూ, "యుద్ధప్రమాదాన్ని తుడిచిపెట్టాలి. లేకపోతే యుద్ధమే వారిని తుడిచిపెట్టగలదు" అని హెచ్చరించారు కూడా.

భారత – ఇరాన్‌లమధ్య సంబంధాల వృద్ధికికల అవకాశాలు గురించి ప్రశ్నించగా వాటిని, ముఖ్యంగా సాంస్కృతిక, వాణిజ్య సంబంధాలను దృఢతరం చెయ్యాలని, విభిన్నరాజ్యాలమధ్య శాంతి సహకారాలకు కూడా భారత, ఇరాన్‌లు కృషిచెయ్యాలని శ్రీ నెహ్రూ అన్నారు.

బడుగుదేశాల బాధ్యత

స్థానిక విశ్వవిద్యాలయం శ్రీ నెహ్రూకు డాక్టరేట్ గౌరవబిరుదు సమర్పించింది. అనంతరం ఆయన ప్రసంగిస్తూ వెనుకపడిన దేశాలకు, అభ్యుదయదేశాలకు మధ్య అంతరాన్ని తొలగించాలని నొక్కిచెప్పారు.

ఆయన ఇంకా ఇలా పేర్కొన్నారు:

"సర్వశక్తిసంపన్నమైన అగ్రరాజ్యాలు చిన్న బడుగుదేశాలను నేడు అతి సులభంగా దోచుకోవచ్చు. విజ్ఞాన శాస్త్రంలో పాండితిని మనంతిట మనమే అభివృద్ధిపరచుకోవాలి.

"ఇది విజ్ఞానశాస్త్రయుగం. ఎంతిటి అవిపేకి అయినా ఇంజన్‌ను నడపగలడు. మనం ఒకళ్ళనుచూచి అనుకరించరాదు. మనమే స్వతంత్రంగా ఇంజన్‌లను తయారు చెయ్యగలం, నేర్చుకోవాలి."

ప్రొఫెసర్: రాజకీయ వేత్త

మనస్తత్వాలపై నెహ్రూ వ్యాఖ్య

టెహరాన్, సెప్టెంబరు 20: రాజకీయ వేత్తగా తాను గతం, భవిష్యత్తులకు సంబంధించిన విషయాలలో నిష్పక్షపాతగతంగురించే పరిశీలనలు జరుపుతూ వర్తమాన, భవిష్యత్తుల గురించి పట్టించుకోకుండా వుండకతానని భారతప్రధాని నెహ్రూ పేడిక్కడ వ్యాఖ్యానించారు.

ఇరాన్ విదేశాంగశాఖ ఉప మంత్రి డాక్టర్ జవాద్ సర్దార్ శ్రీ నెహ్రూకు గౌరవార్థం విందుచేశారు. ఆ సందర్భంలోనే శ్రీ నెహ్రూ భారత్, ఇరాన్‌ల చిరకాల సంబంధాలను ప్రస్తావించి ఇంకా యిలా అన్నారు:

"నాకు ఎంతో చేతనో కొని గతం కంటె వర్తమానంపైన, భవిష్యత్తుపైన దృష్టి లగ్నమైవుంటుంది. నేను రాజకీయాలనుంచి విరమించి, ప్రొఫెసర్ అయ్యే సమయం రావచ్చునేమో. అయినా నాకు గతంగురించి ఆలోచనలు వుండవేమో ననుకొంటాను.

"ప్రొఫెసర్ దృక్పథంలో ప్రస్తుత పరిస్థితులవల్ల కొని, రానున్న పరిణామాలవల్ల కొని మార్పుగారు. రాజకీయవేత్త సంగతి అలాకాదు. నేను కూడా ఒక్కొక్కప్పుడు గతాన్ని స్మరిస్తూ వుంటాను. దానిపై నాకు బాధ్యతలేదు కదా!

"వర్తమానం గురించి, భవిష్యత్తు గురించి, స్మృతులు ఒకప్పుడు మనుషంగా, మరొకప్పుడు బాధాకరంగా వుంటవి. భారత్ – ఇరాన్‌లకు సంబంధించినంతవరకు భవిష్యత్సంబంధాలు ఇప్పటికంటె, గతంకంటె ఉత్తేజంగా వుండగలని ఆశింపుదాము."

అణుశక్తి వినియోగం గురించి శ్రీ నెహ్రూ ప్రస్తావించి మరి రెండు మూడు దశాబ్దాలలో విప్లవాత్మకమైన మార్పులు రాగలవనే ఆశాభావాన్ని కూడా ఆయన ప్రకటించారు. అణుశక్తిని విధ్వంసానికికాక విశ్వకళ్యాణానికి వినియోగించగలరనే తాను ప్రస్తుతానికి భావిస్తున్నారు. భారత్, ఇరాన్‌లు తిరిగి వెనుకబడకుండా వుండేందుకు కృషి చెయ్యవలసిన ఉద్బోధించారు.

అమెరికా సంస్థలు నిర్మిస్తున్న కరాజ్ ఆనకట్టను శ్రీ నెహ్రూ నేడు సందర్శించారు. కరాజ్ వ్యవసాయ కళాశాలనుకూడా ఆయన చూచారు.

పొగాకు కోటాలు తిమ్మారెడ్డి విమర్శ

(1 వ పేజీ తరువాయి)

చలామణీ అయినది. అంటే ఇంకా కొందున్నరకోట్ల పొగాకు ఉత్పత్తిదారులవద్ద ఇప్పుడు మిగిలిఉన్నదన్నమాట. పగుకును నిలవ చేసేందుకు గిడ్డంగుల సౌకర్యాలు లేవు. వ్యవసాయ పనులకు డ

మరో 4 అగ్నిమాపక కేంద్రాలు

రు 2 లక్షలు మంజూరు

హైదరాబాద్, సెప్టెంబరు 17: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో 4 అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటుకు మంజూరు చేశారు. ఇందులో రెంటిని ఆంధ్రలోనూ మరో రెంటిని తెలంగాణాలోను ఏర్పాటుచేస్తారు. ఇందుకు రు 2 లక్షల ఖర్చును అంచనా వేశారు.

తెలంగాణాలో ఖమ్మం మెట్టు, సూర్యాపేటలలోను, ఆంధ్రప్రాంతంలో నెల్లూరుజిల్లా గూడూరు, విశాఖపట్నంజిల్లా అనకాపల్లిలోనూ ఏర్పాటు చేస్తారు.

తాత్కాలికంగా వచ్చేలోగా వీని నిర్వాటు పూర్తి అవుతుంది. ఇప్పటికు మంజూరు అయిన వానిలో కలుపుకొని తెలంగాణాలో 10, ఆంధ్రలో 30 అగ్నిమాపక కేంద్రాలు వుంటాయి. ఇంతేగాక ప్రభుత్వం పాతికార్లను తత్తమోటారు కార్లనుకొనే నిమిత్తం రు 9 లక్షలు మంజూరు చేశారు.

మంగళగిరి మేజర్ పంచాయతీ

మంగళగిరి, సెప్టెంబర్ 20: మంగళగిరి మేజర్ పంచాయతీ బోర్డు క్రింద వున్న 11 వార్డులలోని 15 స్థానములకు యీదినున వార్డులు ఎన్నిక కాబడినట్లు ఎన్నికాధికారి తెనాలి డిప్యూటీ పంచాయతీ ఆఫీసరు శ్రీ పి. కృష్ణమూర్తి ప్రకటించారు! వైరిబోయిన కాలకోటయ్య, కూడిశెట్టి వెంకయ్య, మేడబాబు, శరణం సత్యనారాయణ, కొన్నాదుల రామారావు, కమతిం హనుమంతరావు, బుల్లా బుచ్చియ్య, రాఘవరావు కోటేశ్వరరావు, మహమ్మద్ హనీఫ్ దామర్ల రమాకాంతరావు, ఉడుగుపాటి రాస్వామి, కాటాబత్తుని సుబ్రహ్మణ్యం, తిరువీధుల భద్రయ్య, కొన్నాదుల భావనాబుషీ, గరికముక్కల వెంకయ్య.

రష్యాలో ఏడు గంటల పని

అక్టోబర్ నుంచి మొదలు

మాస్కో, సెప్టెంబర్ 19: అక్టోబర్ 1 నుంచి ప్రారంభం అవుతున్న పంచవర్షంలో రష్యాలో 4ల ఫ్యాక్టరీలు, వివిధ కార్యాలయాల కార్మికులు రోజుకు 7 గంటలు పనిచేస్తారనిటాస్ ప్రకటన చేసింది. గనులలో పనిచేసేవారు, ఇంకా భూగర్భంలో పనిచేసే నిపుణులు రోజుకు 6 గంటలే పనిచేస్తారని కూడా ఈ ప్రకటనలో ఉంది.

బొంబైపట్టుఫాక్టరీలో అగ్నిప్రమాదం

బొంబాయి, సెప్టెంబరు 19: టార్డియో ప్రాంతంలోని ఒక పట్టు ఫ్యాక్టరీలో కటి సాయంత్రం అగ్నిప్రమాదం సంభవించిన ఫలితంగా అనేక పట్టు వస్త్రాలు, వస్త్ర అందకము ముద్రణ సామగ్రితో పాటు ఇంకా ఇతరమైన ఆస్తి కూడా ధ్వంసమైపోయింది.

ఈ మంటలను ఆర్పివేయటానికి 17 అగ్నిమాపక ఇంజన్లు వందలాది అగ్నిమాపక దళాలవారు రెండుగంటలు శ్రమపడవలసివచ్చింది. ఈప్రమాదంలో పట్టు ఫ్యాక్టరీ ఉన్న రెండస్తులు భవనం కూలిపోయింది.

బొంబాయిసిటీ సివిల్ కోర్టు, బొంబాయి

దావా నం. 2848/1958

వాదులు: మెసర్సు ఆర్. రతిలాల్ & కంపెనీ.

ప్రతివాదులు: మెసర్సు ప్రొద్దుటూరు వెంకటయ్య మైయిదన్ వెంకటయ్య.

పైన తెలిపిన ప్రతివాదులు మెసర్సు ప్రొద్దుటూరు వెంకటయ్య మైయిదన్ వెంకటయ్యకు నోటీసు.

పైన తెలిపిన వాది, పై కోర్టులో, పై ప్రతివాదులు నుండి వాగులబద్ధ ప్రతి వాగుల ఖాతా కమ్ మరియు రేజస్టీ ఖాతా తాలూకు నిల్వ మొత్తము రు. 22412.62 లున్నూ, దావా ఖర్చులున్నూ; దావా దాఖలు చేసిన వాటినుండిగు. 21227.59 మీద నూటికి 10 అణాల వంతున వడ్డీయు రాబట్టుకొన దాఖలు చేసియున్నారనియు, అందుచేత మీరు 1959 అక్టోబరు 14 వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు యీ కోర్టులో హాజరు కావలెననియు, ఆ దినమున యీ దావాకు సంబంధించిన ముఖ్య జవాబు ఇన్నియు యచ్చుటకు సిద్ధముగా రావలెననియు, పైవాయిదా యీ దావా అఖరు తీర్పు పను నిమిత్తము నిర్ణయించబడినది. గాన మీరు మీ సాక్షులు సందర్శిని హాజరుపర్చవలెననియు, మీరు అట్లు నిర్ణయించిన తేదీన హాజరు కాని పక్షములో, దావా ఎక్సుపార్టీ గా విచారించి, మీ పరోక్షములో తీర్పునిచ్చబడునని యు తెలుపబడుచున్నది

1959 సెప్టెంబరు 12 వ తేదీ.

ఏ. పి. యాగ్నిక్,
ఫార్ రిజిస్ట్రార్.

1959 సెప్టెంబరు 12 వ తేదీన కోర్టుసీలు వేయబడినది.)

రామన్ లాల్ కే. సంజీవి,
వాగుల అడ్వకేటు.

485 కల్బాదేవిరోడ్, బొంబాయి 2.



హైదరాబాదు మహిళల కళాశాలలో ఇటీవల భారత-పశ్చిమాసియా సాంస్కృతిక విద్యాసంస్థ ఏర్పాటైన సందర్భంలో పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ కె. వి. నరసింగరావు ప్రసంగించారు.

61 నాటికి రాష్ట్రంలో నీటిసరఫరా డ్రైనేజిపథకాలకు రు 7 కోట్లు ఖర్చు

జరిగిన పనిగురించి మంత్రి సంజీవయ్య సమీక్ష: 3 వ ప్రణాళికలో 9 కోట్లు కావాలని అంచనా

హైదరాబాద్, సెప్టెంబరు 19: తృతీయ ప్రణాళికాకాలంలో నీటిసరఫరా, డ్రయినేజి పథకాల అమలుకు కనీసం తొమ్మిది కోట్ల రూపాయిలైనా కావలసి వుంటుందని గ్రామీణపాలనా శాఖమంత్రి శ్రీ డి. సంజీవయ్య చెప్పారు. ద్వితీయ ప్రణాళికా కాలంలో ఈ పథకములకు కేటాయించిన సొమ్ము యావత్తు ఖర్చు కాగలదని ఆశిస్తున్నట్లు కూడా తెలియజేశారు.

రాష్ట్రంలోని నీటి సరఫరా పథకములను సమీక్షిస్తూ మంత్రి మంత్రి ఇంకా ఇల్లా తెలియజేశారు. "మొదటి పంచవర్ష ప్రణాళికలో ఆంధ్రప్రాంతంలో మొత్తం రు 631-73 లక్షలు ఖర్చుతో కూడిన 16 నీటిసరఫరా పథకములను భారత ప్రభుత్వం వారు మంజూరుచేసి వున్నారు. వీనిలో విశాఖపట్నం కొత్తగోస్తనీ పథకం కూడా చేరివుంది. ఇందుకు మంజూరులై 1956 మార్చివరకు 228.92 లక్షలు ఖర్చుఅయింది. ద్వితీయ ప్రణాళికాకాలంలో ఖర్చుకు 407.81 లక్షలు మిగిలింది. ఆర్థిక ఇబ్బందులవలన ఈ మిగిలిపోయిన పథకములకు భారత ప్రభుత్వము రు 157.43 లక్షలుమాత్రం మంజూరు చేయటానికి అంగీకరించారు. ఇదిగాక ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో పథకముల అమలుకు కేంద్రలపహాయంగా మరో రు 240 లక్షలుమంజూరు చేశారు. దీనికితోడు రు 45.27 లక్షలు సికింద్రాబాదు నీటిసరఫరా పథకం, హైదరాబాద్ డ్రయినేజి పథకముల పునర్నిర్మాణమునకు మంజూరు చేసి వున్నారు. ఆ దరిమిలా ప్రజారోగ్యం పద్దు నుంచి రు 87.50 లక్షలు ఈ కార్యక్రమం క్రింద కు మళ్ళించారు. మొత్తం అన్నీ చేరి ద్వితీయ ప్రణాళికా కాలంలో కేటాయింపు రు 480.50 లక్షలు తేలింది.

రాష్ట్రంలోని వివిధ స్కీముల నిర్మాణగతి ఇల్లావుంది:

గుంటూరు నీటిసరఫరా పథకం: అంచనా ఖర్చు 99.33 లక్షలు. 1956 మార్చి ఆఖరువరకు ఖర్చు 90.50 లక్షలు. ద్వితీయ ప్రణాళికాకాలంలో అయిన ఖర్చు రు 8.12 లక్షలు. మొత్తం ఇంతవరకు అయిన ఖర్చు రు 98.62 లక్షలు. పథకం నిర్మాణం పూర్తయి 1959 ఆగస్టు 1 తేదీన పురపాలక సంఘానికి అప్పగించారు.

కాకినాడ నీటిసరఫరా పథకం: అంచనా ఖర్చు రు 35.99 లక్షలు, 1956 మార్చి ఆఖరుకు అయిన ఖర్చు రు 40.18 లక్షలు ద్వితీయ ప్రణాళికాకాలంలో అయినఖర్చు రు 3.53 లక్షలు, ద్వితీయప్రణాళిక పూర్తిఅయ్యేనాటికి అయ్యేఖర్చు రు 43.61 లక్షలు. పథకం నిర్మాణం పూర్తిఅయింది.

విశాఖపట్నం నీటిసరఫరా అభివృద్ధి: అంచనా ఖర్చు రు 8.82 లక్షలు, 1956 మార్చి ఆఖరువరకు అయిన ఖర్చు రు 7.16 లక్షలు. ద్వితీయ ప్రణాళికాకాలంలో అయిన ఖర్చు 1.412 లక్షలు. 1961 మార్చి ఆఖరుకు రు 8.572 లక్షలు ఖర్చుకావచ్చును. పథకనిర్మాణం పూర్తిఅయింది.

శ్రీకాకుళము నీటిసరఫరా పథకం: అంచనా ఖర్చు రు 11.50 లక్షలు, 1956 మార్చి ఆఖరువరకు అయిన ఖర్చు 0.49 లక్షలు, ద్వితీయ ప్రణాళికలో కేంద్ర ఋణసహాయం క్రింద అయ్యే ఖర్చు రు 6.80 లక్షలు. 1960 మార్చినాటికి స్కీము పూర్తి అవుతుందని అంచనా.

పెద్దాపురం నీటిసరఫరా స్కీము: అంచనా ఖర్చు 16.90 లక్షలు. 1956 మార్చి ఆఖరువరకు అయిన ఖర్చు 1.80 లక్షలు. ద్వితీయ ప్రణాళికక్రింద ఖర్చు రు 6.25 లక్షలు. 1961 మార్చి ఆఖరుకు ప్రణాళిక కేటాయింపు క్రింద ఖర్చు రు 8.05 లక్షలు, 1959 మార్చిఆఖరుకు అయిన మొత్తంఖర్చు రు 13.92 లక్షలు, 1960 మార్చి ఆఖరుకు రు 14.680 లక్షలు ఖర్చుఅవుతుంది. 1961 మార్చినాటికి పథకం పూర్తిఅవుతుంది.

తిరుపతి నీటిసరఫరా పథకం

అంచనా రు 165 వేలు, 1956 మార్చి ఆఖరువరకు అయిన ఖర్చు రు 90 వేలు, ద్వితీయ ప్రణాళికా కాలంలో ఖర్చు రు 52 వేలు. 1961 మార్చి ఆఖరునాటికి కాగల మొత్తం ఖర్చు రు 142 వేలు. పథకం పూర్తిఅయింది.

కడప నీటిసరఫరా పథకం

అంచనా, రు 1168 వేలు, 1956 మార్చి ఆఖరు వరకు అయిన రు 529 వేలు, ద్వితీయ ప్రణాళిక కాలంలో రు 638 వేలు, 1961 మార్చిఆఖరునాటికి కాగల ఖర్చు రు 1167 వేలు. పథకం ఏ విషయంలో చూసినా పూర్తి అయింది.

సంద్యాలనీటి సరఫరా

అంచనా రు 2483 వేలు, 1956 మార్చి ఆఖరునాటికి అయిన ఖర్చు రు 764 వేలుద్వితీయ ప్రణాళికాకాలంలో ఖర్చు రు 3 లక్షలు. (కేంద్ర సహాయం) 1959 మార్చి ఆఖరు నాటికి (రాష్ట్ర ప్రభుత్వ గ్రాంటు, కేంద్ర ఋణం, మొదలైనవి చేరి) మొత్తం ఖర్చు రు 2321 వేలు. రిజర్వాయర్ నిర్మాణం పూర్తిగా వస్తున్నది. హెడ్ వర్క్సు సాగుతున్నాయి. 1960 మార్చి ఆఖరుకు పథకం పూర్తవుతుంది.

చిత్తూరు నీటిసరఫరా

అంచనా రు 1945 వేలు, 1956 మార్చి ఆఖరువరకు అయిన ఖర్చు రు 1286 వేలు, ద్వితీయ ప్రణాళికాకాలంలో రు 495 వేలు. 1961 మార్చి ఆఖరు వరకు కాగల మొత్తం ఖర్చు రు 1781 వేలు. పని పూర్తయింది. నిర్వహణకు పురపాలకులకు అప్పగించారు.

హిందూపురం నీటిసరఫరా

అంచనా, రు 890 వేలు, 1956 మార్చి ఆఖరు వరకు అయిన ఖర్చు రు 5 లక్షల 8 వేలు, తరువాత 1959 మార్చి ఆఖరు వరకు అయిన ఖర్చు రు 47 వేలు ఇక 1961 మార్చి ఆఖరు వరకు కాగల ఖర్చు రు 550 వేలు (కేంద్ర ఋణం) రాష్ట్ర గ్రాంటు, పురపాలకుల విరాళంతో పథకం పూర్తయింది.

గుంతకల్లు నీటిసరఫరా

అంచనా. రు 793 వేలు, 1956 మార్చి ఆఖరు వరకు అయిన ఖర్చు రు 432 వేలు, ద్వితీయ ప్రణాళికా కాలంలో రు 360 వేలు, ఖర్చు 1961 మార్చిఆఖరునాటికి కాగల ఖర్చు రు 1167 వేలు. పథకం పని పూర్తయింది.

అనంతపురం నీటిసరఫరా

అంచనా, రు. 761 వేలు, 1956 మార్చి ఆఖరునాటికి అయినది రు. 50 వేలు, ద్వితీయప్రణాళికా కాలంలో ఖర్చు అంచనా, రు. 8 207 లక్షలు. కనుక మొత్తం ఖర్చు రు. 8.707 లక్షలు రిజర్వాయరు నిర్మాణం మరి కొన్ని పనులు పూర్తికావలసి వే, అంచనా సవరించవలసి జరుగుతుంది.

ఏలూరు మురుగుపారుదల పథకం

అంచనా, రు. 35 లక్షల 4 వేలు, 1956 మార్చి ఆఖరువరకు ఖర్చుయినది ఏమీలేదు. 1959 మార్చి ఆఖరువరకు ఖర్చు రు. 14.442 లక్షలు. 1959-60 లో రు. 5 401 లక్షలు, 1960-61 లో రు. 15.198 లక్షలు ఖర్చుచేయాలని ఉద్దేశించారు. కనుక 1961 మార్చి ఆఖరునాటికి కాగల మొత్తం ఖర్చు రు. 34.54 లక్షలు.

పథకాలు, స్ట్రీట్ మెంటు వర్క్సుకు అంచనా, తగుమాత్రలో ఉన్నాయి. పంపుసెట్లకు కరెంటు అమోదించారు. కాని నిరుమతి నిర్బంధాల మూలంగా సరఫరా తేదీ నిర్ణయం కాలేదు.

క్రొత్త గోస్తనీపథకం (విశాఖపట్టణం)

అంచనా, రు. 116.15 లక్షలు, 1956 మార్చి ఆఖరుకు అయిన ఖర్చు రు. 37.43 లక్షలు 1959 మార్చి ఆఖరుకు ఖర్చు రు. 113.25 లక్షలు, 1959-60 లో రు. 2.90 లక్షలు ఖర్చు చేయాలని నిర్ణయం. కనుక మొత్తం రు. 116.15 లక్షలు 1960 మార్చి ఆఖరుకు ఖర్చవుతుంది.

విజయనగరం నీటి సరఫరా

అంచనా, రు 13.57 లక్షలు, 1956 మార్చి ఆఖరువరకు అయినది రు75 వేలు. 1960 మార్చి ఆఖరుకు మొత్తం కాగల ఖర్చు రు 12.071 లక్షలు 1960-61 లో రు 1.11 లక్షలు ఖర్చుచేయాల్సి తిలంపు. కనుక మొత్తం రు 13.17 లక్షలుఖర్చవుతుంది.

కరీంనగరం నీటి సరఫరా

అంచనా, రు 11లక్షలు. ఇది అప్పలు హైదరాబాదు ప్రభుత్వ గ్రాంటు, పురపాలకుల విరాళంతో ప్రారంభించారు. 1956 మార్చి ఆఖరుకు అయినది రు 7.06 లక్షలు. ద్వితీయ ప్రణాళికా కాలంలో ఖర్చు రు 1.40 లక్షలు(కేంద్రఋణం). పథకం పూర్తయింది. పురపాలకులు నిర్వహిస్తున్నారు.

తాండూరు నీటి సరఫరా

అంచనా, రు 7.90 లక్షలు, 1956 మార్చి ఆఖరుకు అయినది రు 4.88 లక్షలు. ద్వితీయ ప్రణాళికా కాలంలో రు 93 వేలు (కేంద్ర సహాయం) 1959 మార్చి ఆఖరుకు అయిన ఖర్చు మొత్తం 6.24 లక్షలు. పథకం దాదాపు పూర్తయింది. వర్షాల తరువాత "ఇన్‌ఫిల్ ట్రేషన్ గ్యాలరీ" "కిట్టింగ్ మెయిన్" నిర్మాణం జరుగుతుంది.

ప్రొద్దుటూరు నీటి సరఫరా

అంచనా, రు 5.55 లక్షలు, 1956 మార్చి ఆఖరుకు ఖర్చు ఏమీలేదు. 1959 మార్చిఆఖరుదాకాఅయినది రు 2లక్షలు. 1959-60 లో రు. 3.50 లక్షలు ఖర్చు చేసే తిలంపు. కనుక 1960 మార్చి ఆఖరుకు పథకం పూర్తి అవుతుంది.

సాలూరు నీటి సరఫరా

అంచనా, రు. 5.10 లక్షలు, 1959 మార్చి ఆఖరుదాకా అయినది రు. 2.814 లక్షలు. 1959-60 లో రు. 2.286 లక్షలు ఖర్చు చేసే కార్యక్రమం. 1960 మార్చి ఆఖరుకు పథకం పూర్తవుతుంది.

అనకాపల్లి నీటి సరఫరా

అంచనా, రు. 6.87 లక్షలు, సవరణ అంచనా రు. 8 94 లక్షలు. 1959 మార్చి ఆఖరుకు రు. 2 లక్షలు ఖర్చు అయింది. 1959-60 లో రు. 1 లక్ష, 1960-61 లో రు. 6-60 లక్షలు ఖర్చు చేసే ఆలోచన కనుక మొత్తం రు. 9.60 లక్షలు. ప్రభుత్వామోదం, సాంకేతిక మంజూరు రాగానే పని ప్రారంభమవుతుంది.

గూడూరు నీటి సరఫరా

అంచనా, రు. 8.37 లక్షలు, 1959 మార్చి ఆఖరుకు అయినది. రు. 3 లక్షలు. 1959-60 లో రు. 2.67 లక్షలు, 1960-61లో రు. 2.70 లక్షలు ఖర్చు చేసే కార్యక్రమం వున్నది. కనుక మొత్తం 1961 మార్చి ఆఖరుకు కాగల ఖర్చు రు 8.37 లక్షలు.

నెల్లూరు నీటి సరఫరా

అంచనా రు 40.38 లక్షలు, ద్వితీయ ప్రణాళికలో ఖర్చు రు 30.04 లక్షలు. 1959 మార్చి ఆఖరుకు అయిన ఖర్చు రు 4.00 లక్షలు. 1959-60 లో రు 10 లక్షలు, 1960-61లో రు 16.04 లక్షలు ఖర్చవుతుంది. కనుక 1961 మార్చి ఆఖరుకు కాగల మొత్తం ఖర్చు రు 30.04 లక్షలు. రిజర్వాయర్ హెడ్ వర్క్సు నిర్మాణాలు సాగుతున్నాయి.

పార్వతీపురం నీటి సరఫరా

అంచనా రు 12.70 లక్షలు, సాంకేతిక మంజూరు రు 4.70 లక్షలు. 1959 మార్చి ఆఖరు వరకు అయినది రు 1.80 లక్షలు. 1959-60 సవరణ అంచనా రు 4 00 లక్షలు, 1960-61 ఖర్చు అంచనా రు 3.70 లక్షలు. 12" సి. ఐ. మెయిన్ ఉపయోగించడానికి అయ్యే అదనపు ఖర్చు భరించడానికి (10" బదులు) పంచాయతీ అంగీకరించింది. పని త్వరలో ప్రారంభిస్తుంది.

పెనుకొండ నీటి సరఫరా

అంచనా రు 3.73 లక్షలు. 1959 మార్చి ఆఖరుకు అయినది, రు 0.328 లక్షలు1959-60 లో రు 2.00 లక్షలు ఖర్చుచేసి కార్యక్రమం ఉన్నది. 1960-61లో తతిమా రు 1.407 లక్షలు ఖర్చుచేస్తారు.

పరంగల్లు నీటిసరఫరా

అంచనా రు 28.00 లక్షలు, సాంకేతిక మంజూరు రు 12.20 లక్షలు (ప్రథమదశ) రు. 30.44 లక్షలు (ద్వితీయదశ) మొత్తం రు 15.64 లక్షలు. 1959 మార్చి ఆఖరుకు అయినది, రు 2.141 లక్షలు 1959-60 లో రు6 .607 లక్షలు, 1960-61 లో రు 19.852 లక్షలు ఖర్చుచేసే కార్యక్రమం ఉన్నది.

ఖమ్మం నీటిసరఫరా

అంచనా, రు 14.00 లక్షలు, సాంకేతిక మంజూరు ప్రథమదశ-రు 3.14 లక్షలు, ద్వితీయదశ-రు 6.51 లక్షలు, మొత్తం రు 9.65 లక్షలు. 1959-60 లో రు 6.50 లక్షలు, 1960-61 లో రు 7.50 లక్షలు ఖర్చవుతుందని అంచనా. 1960 జనవరినుంచి గ్యాలరీపని ప్రారంభమవుతుంది.

నిజామాబాదు నీటిసరఫరా

అంచనా, రు 10.00 లక్షలు. ప్రథమ, ద్వితీయ, దశలలో సాంకేతిక అవసరాలకు మంజూరు రు 3.17, లక్షలు, రు 8.11 లక్షలు మొత్తం రు. 11.28 లక్షలు. 1959 మార్చి ఆఖరుదాకా ఖర్చు రు 37930. 1959 60 లో రు. 4.12 లక్షలు, 1960-61 లో రు 5.00 లక్షలు ఖర్చు చేసే ప్రతిపాదనలున్నాయి. కనుక మొత్తం ఖర్చు రు 10.00 లక్షలు. గొట్టాలకోసం చేరం ఇచ్చారు.

జగ్గయ్యపేట నీటి సరఫరా

అంచనా రు. 5.83 లక్షలు. 1959-60 లో రు. 2 లక్షలు, 1960-61 లో రు 3.08 లక్షలు ఖర్చు చేసే ప్రతిపాదనలున్నాయి.

గుడివాడ నీటి సరఫరా

అంచనా రు 12.63 లక్షలు. సాంకేతిక మంజూరు రు. 4.66 లక్షలు. 1959-60 లో రు 2.11 లక్షలు 1960-61 లో 10.52 లక్షలు ఖర్చు చేసే పథకాలున్నాయి.

గంభీరంగెడ్డ రిజర్వాయరు పథకం

అంచనా రు 14.50 లక్షలు, ప్రభుత్వామోదం ఇంకా రాలేదు. 1959-60 లో2.00లక్షలు,1960-61లో రు 12.50 ఖర్చుచేసే ప్రతిపాదనలున్నాయి.

కాకినాడ ఫిల్టర్ బెడ్సు

అంచనా రు. 4.60 లక్షలు, సవరణ అంచనా రు 5.50 లక్షలు. ఆమోదం లో సంబంధించి వున్నారు. చీఫ్ ఇంజనీరు ఆమోదం పొందిన పూర్తి అంచనా ఈ మధ్యనే వచ్చింది. 1959-60 లో రు 0.50 లక్షల రిజర్వాయరు, గొట్టాలకు, ఖర్చవుతుంది. తతిమా రు 4.99 లక్షలు 1960-61 లో ఖర్చు చేస్తారు.

హైదరాబాదు మురుగుపారుదల (రిమోడలింగ్)

అంచనా, రు 25.00 లక్షలు, 1959 మార్చికి రు 2.50 లక్షలు ఖర్చయింది. 1959-60 లో రు 11.00 లక్షలు, 1960-61 లో రు 11.50 లక్షలు ఖర్చు చేసే ప్రతిపాదనలున్నాయి.

సికింద్రాబాదు నీటిసరఫరా (రిమోడలింగ్)

అంచనా, రు 20 27 లక్షలు, 1959-60 లో రు 10.27 లక్షలు, 1960-61 లో రు 10.00 లక్షలు ఖర్చుచేసే కార్యక్రమం ఉన్నది. సాంకేతిక మంజూరు ఇంకా రాలేదు.

కర్నూలు నీటిసరఫరా

అంచనాలు, రు 4.47 లక్షలు; పురపాలకులు రు 1.00 లక్ష ఇచ్చారు. 1959-50 లో రు 0.50 లక్షలు, 1960-61 లో రు 3.47 లక్షలు ఖర్చవుతుందని భావిస్తున్నారు.

ఆదోని నీటిసరఫరా

అంచనా, రు 7.47 లక్షలు. పురపాలకులు రు 4.00 లక్షలు ఇచ్చారు. తతిమాది ఋణంగా మంజూరుచేసే ప్రతిపాదన ఉన్నది. 1959-60 లో పురపాలకులిచ్చిన రు 4 లక్షలు ఖర్చుచేస్తారు. 1960-61 లో ఋణంగా వచ్చే రు 3.47 లక్షలు ఖర్చవుతుంది. నీటి సరఫరా అభివృద్ధికి పూర్తి పథకం అమలు నిమిత్తం రు 18.89 లక్షలు ఖర్చవుతుందని అంచనా.

కామారెడ్డి నీటి సరఫరా

మంజూరయినది రు 6 లక్షలు, 1959-60 లో రు 130 వేలు ఖర్చు.

కాజీపేట నీటి సరఫరా

మంజూరైన మొత్తం రు 1.24 లక్షలు, 1959-60 లో ఖర్చు రు 42585 వుంటుంది.

కొల్లాపూరు నీటి సరఫరా

ఆమోదం రాలేదు. అది రాగలదన్న భావంతో 70 వేలు బడ్జెట్ అంచనాలో కేటాయించారు. పరిహారం చెల్లింపుగురించి వివాదం ఉన్నందున త్వరలో ఆమోదంవచ్చే సూచన లేదు. అందుకని 1959-60 లో సవరణ అంచనాలో ఏమీకేటాయింపులేదు. అయితే 1960-61 అంచనాలో రు 1 లక్ష ప్రత్యేకించారు.

నల్లగొండనీటి సరఫరా

1959-60 లో ఖర్చు రు 269 400 వుంటుంది. మార్చి ఆఖరుకు అయిన నామమాత్రపు ఖర్చు రు 100 మొత్తం పథకానికి రు 15.09 లక్షలు ఖర్చు.

మహబూబ్ నగరం నీటిసరఫరా

ఆమోదం రు 528 :74 లక్ష. సాంకేతిక ఖర్చు రు 76400. 1959-60 లో రు 15900 ఖర్చు అంచనా.

కామారెడ్డి మురుగుపారుదల

ఆమోదం రు 1.49 లక్షలకు, 1959 మార్చి ఆఖరుకు ఖర్చు రు 24600.

తాండూరు మురుగుపారుదల

ఆమోదం రు 118000 లక్ష, 1959 మార్చి ఆఖరుదాకా ఖర్చు రు 99027.

కరీంనగర్ మురుగుపారుదల

మంజూరు రు 306000. 1959 మార్చి ఆఖరుదాకా రు 14141 ఖర్చు. 1959-60లో ఖర్చు సుమారు రు 99500.

వికారాబాదు మురుగుపారుదల

మంజూరు రు 86750 లక్ష, 1959 మార్చి ఆఖరుదాకా రు 25080 ఖర్చు, 1959-60 లో రు 23851 ఖర్చుకాగలదని అంచనా.

మొత్తం రు 480.50 లక్షలు కేటాయించగా 1961 మార్చి ఆఖరుకు రు 477.383 లక్షలు ఖర్చవుతుందని భావిస్తున్నారు.

జంటనగరాలలో పాలు సరఫరా

త్వరలో సహకార యూనియన్ ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబర్ 17: ఆంధ్రప్రదేశ్ సహకారశాఖ వారు ప్రోత్సాహం ఫలితముగా త్వరలో జంట నగరాల్లోని 20 పాల సరఫరా సంఘాలు ఏకమై సహకార యూనియన్‌గా ఏర్పడబోతున్నాయి.

సహకార సంస్థల జాయంటు రిజిస్ట్రారు శ్రీ చంద్రశేఖర్ ఇందుకు సంబంధించిన పథకమును సిద్ధంచేశారు. దీనిక్రింద పాలసంఘాల సభ్యులు దాదాపు అయిదు వందలమంది ఈ యూనియన్ సభ్యులవుతారు.

పాడి పశువులను ఖరీదుచేసే నిమిత్తం సభ్యులకు అప్పు నిచ్చేందుకుగాను ప్రభుత్వం రెండులక్షల రూపాయలు మంజూరుచేశారు.

ప్రస్తుతం ఈ పాలసంఘాలు జంటనగరాల్లో 8 వేల పౌనుల పాలను సరఫరా చేస్తున్నారు. పాడి పశువులు రాగానే సరఫరా 20 వేల పౌనులకు పెరుగుతుంది.

జంటనగరాలకు చుట్టుపట్ల 20 మైళ్ళలోపున మందపాల సంఘాలను ఏర్పాటుచేయాలని కూడా సహకార శాఖవారు ఆలోచిస్తున్నారు. ఇప్పటికు ఇల్లాంటి సంఘాలు పది పనిచేస్తున్నాయి.

1952, గనుల చట్టము

గనుల సర్వేయరు సర్టిఫికేటు పొందుటకు పరీక్షలు

ధనబాద్ సందలి ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్సు అండ్ అప్లయిడ్ జియాలజీలో 1959 డిసెంబరు 5 వ తేదీన గనుల సర్వేయరు సర్టిఫికేటునకు పరీక్షలు జరుపబడును. ఈ పరీక్షకు రుసుము రు. 20.00 (యిరువై రూపాయలు మాత్రము,) పరీక్షకు హాజరగు అభ్యర్థులకు 6-10-59 తేదీవరకు కనీసము రెండు యేండ్లు సర్వేయింగు పనులలో ప్రాక్టికల్ అనుభవము వుండవలెను. ఇందులో కనీసము ఆరు నెలల కాలము నెల 1 టికి 1000 టన్నులు త్రవ్వి తీసేగనుల లోనైనా సర్వేచేస్తూ యున్న అనుభవము వుండవలెను. పరీక్షల వివరములు, పరీక్షలకు పంపవలసిన నిర్ణయించిన ఫారములు, చేర్మన్, బోర్డు ఆఫ్ మైనింగ్ ఎగ్జామినేషన్సు, అండ్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ మైన్సు ఇన్ ఇండియా, ధనబాద్, తూర్పు రైల్వే, వారి ఆఫీసునుండి పొందవచ్చును. పైన తెలిపిన విధముగా గనుల సర్వే అనుభవము లేనివారు దరఖాస్తు చేయ నవసరము లేదు. నిర్ణయించిన ఫారములు, పూరి వివరములు భర్తీచేసిన దరఖాస్తులు చేర్మన్ బోర్డు ఆఫ్ మైనింగ్ ఎగ్జామినేషన్స్ అండ్ ది చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ మైన్సు ఇన్ ఇండియా, ధనబాద్ తూర్పు రైల్వే వారి ఆఫీసువకు 6-10-59 తేదీలోగా చేరేట్లు పంపవలెను.

DA-421 (9)

టి.ఇ.సి. పద్ధతిలో అతికించండి.

విల్లు వంపుగా అతికించుట యిప్పుడు నవీనమైన అతికింపు పద్ధతి. ఇదిపాతపద్ధతులన్నిటినిమించినది. ఈ విల్లువంపుగా అతికించేపద్ధతికి టిఇసి ఆర్క్ వెల్డింగు ట్రాన్స్‌ఫార్మర్ల కంటే మేలైన సాధనం మరొకటి లేదు.

గాలిచేత లేక, చమురుచేత చల్లదనంపొంది, దట్టంగా నిర్మింపబడిన టిఇసి యెక్కువ కాలము సురక్షితంగా శ్రమనియ్యక పనిచేయును చిన్నపని పెద్దపని యే పనికైనా టిఇసి సిద్ధముగా నున్నది.

A. B. & C. అను 3 నమూనాలలో లభించును.



ఆర్క్ వెల్డింగ్ ట్రాన్స్‌ఫార్మర్స్

TEC

థాకర్ ఇంజనీరింగ్ కార్పొరేషన్

ఫోర్ట్ రోడ్, కన్ననూరు, కేరళ

TEC-107

ఈ గుర్తు అనగా తక్కువ ఖర్చు

CALTEX



మోటారిస్టులకు కాల్‌టెక్స్ ఉత్తమ 3 ఉత్పత్తులు

ఏ కారుయందైనా ఋజువుపరచును



మీ మైత్రిని గోరే కాల్‌టెక్స్ వ్యాపారిని కలుసుకోండి

పత్రికల ఉత్పత్తి ఖర్చులు తగ్గాలి

అ. భా. పత్రికా సంపాదకుల సంఘ అధ్యక్షుని సలహా

హైదరాబాదు, సెప్టెంబర్ 18: పత్రికల ఉత్పత్తిఖర్చును ముఖ్యంగా న్యూస్‌ప్రింట్ కొతకాలంద బాగా తగ్గించాలని అఖిలభారత పత్రికా సంపాదకుల సంఘం అధ్యక్షుడు శ్రీ సుర్దాదాస్ చెప్పారు. ఉత్పత్తి ఖర్చులు తగ్గించేగాని పాఠకలోకం కొనగదన్నారు.

నిన్న ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘంచేసిన పత్రికారంగపథిలో మాట్లాడుతూ పత్రికల ఉత్పత్తి ఖర్చులలో సూటికి 55 వంతులు న్యూస్ ప్రింట్ క్రింద కే అవుతోందన్నారు.

"పంచ్‌డెండు ఏళ్లలో భారతదేశంలో అక్షరాస్యులు 6 కోట్లపైగా పెరిగారు. కాని పత్రికల ప్రచారం మాత్రం 15 లక్షలు పెరిగింది. అక్షరాస్యులకు పత్రికా పాఠకులకు మధ్య ఇంతఅంతరం వుండటం ప్రజాస్వామ్యానికి ఎంచిలక్షణం కాదు" అని శ్రీ సుర్దాదాస్ అన్నారు.

శ్రీ దుర్గాదాస్ ఇవాళ ముఖ్యమంత్రిని కలుసుకొని ఆంధ్రప్రదేశ్‌లో ప్రెస్ లేపాన్ సంఘం ఏర్పాటు గూర్చి చర్చించారు.

ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం అధ్యక్షుడు శ్రీ మాధవరావు అవ్వారి స్వాగతం చెప్పారు.



విజయవాడలోని ఎస్. ఆర్. ఆర్, సి. వి. ఆర్, కళాశాల విద్యార్థి సంఘానికి ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

గాజుపూసల పరిశ్రమ

అభివృద్ధికి ప్రభుత్వసహాయం

పాపాయిపేట, సెప్టెంబరు 19: పరిశ్రమల శాఖామంత్రి శ్రీ అవ్వగాని భీమవంతరావు 8-వ తేదీన ఇక్కడ గాజుపూసల పారిశ్రామికుల సహకార సంఘాన్ని, పూసల పరిశ్రమను, తిలకించేసిన సందర్భంలో ధర్మరాజు సత్రపు మంటపంవద్ద బహిరంగసభ జరిగింది. శ్రీ కె. ఆదికేశవులు నాయుడు అధ్యక్షతన వహించారు.

శ్రీ కె. యస్. మూర్తి సంఘం తరపున వినతిపత్రం సమర్పించారు. సహకారశాఖ సీనియరు ఇన్‌స్పెక్టరు శ్రీ వి. కరీముదాసు వినతిపత్రాన్ని చదివారు. కార్మికసంఘం తరపున శ్రీ కె. వంకటాయలు, గామగనూనె సహకార సంఘం తరపున శ్రీ ఆర్. యాగాదిశెట్టి, వినతి పత్రాలు సమర్పించారు. శాసనమండలి సభ్యులు శ్రీ ఆదికేశవులు నాయుడు పరిశ్రమ అభివృద్ధి, ప్రాముఖ్యం వివరించారు. మంత్రి సమాధానమిస్తూ త్వరలో ఈ పరిశ్రమకు తగు సహాయం చేస్తామన్నారు. శ్రీ ఆర్. యాగాదిశెట్టి వందన మర్పించారు.

ఇతోధిక ఆహారోత్పత్తికి గ్రామీణ వ్యవసాయ పథకాలు

రాష్ట్రాలు ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వాలని సమాజ వికాసశాఖ హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19: రెండవ పంచవర్ష ప్రణాళిక అమలుజరిగే మిగతా కాలంలో ఇప్పటికంటే ఎక్కువగా పంటలు పండించడానికి అనుగుణంగా గ్రామీణ వ్యవసాయోత్పత్తి ప్రణాళికలను తయారు చేయడానికి, వాటిని అమలు జరపడానికి అధిక ప్రాముఖ్యం ఇవ్వవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రప్రభుత్వ సమాజ వికాసశాఖ కోరినదని తెలిపింది.

పంటలు ఇప్పటికంటే ఎక్కువగా పండించేందుకు అనుగుణంగా గ్రామాల వారీగానూ, కుటుంబాల వారీగానూ, ఉత్పత్తి ప్రణాళికలను తయారుచేసుకోవలసినదిగా మైసూరులో ఇటీవల జరిగిన సమాజాభివృద్ధి కార్యక్రమాల సదస్సు గట్టిగా సిఫార్సు చేసింది.

గ్రామ పంచాయతీలూ, సహకార సంఘాలూ ఇతరసంస్థలకంటే అధికోత్పత్తి ప్రణాళికలకు అధిక ప్రాముఖ్యం ఇవ్వాలని ఇప్పుడు సూచించారు. ఈ ప్రణాళికలను తయారుచేసే కృషిలో పంచాయతీలకూ సహకార సంఘాలకూ సమాజవికాస శాఖ ఉద్యోగుల సహాయం లభిస్తుంది.

ఇటువంటి ప్రణాళికలను తయారు చేయటమే పూర్తి అయితే, ఇప్పటికంటే ఎక్కువగా రైతులకు సాంకేతిక సహాయమూ, ఆర్థిక సహాయమూ ఇవ్వడం సులభమవుతుంది. ఈవిధంగా కొంతకాలంపాటు వ్యవసాయానికి గ్రామపంచాయతీలూ, సహకారసంఘాలూ అత్యధిక ప్రాముఖ్యం ఇవ్వవలసి ఉంటుంది. వ్యవసాయమే ప్రధాన కర్తవ్యం అవుతుంది. ప్రణాళికలను తయారుచేయడం, అమలు జరపడం అనేవి నిరంతరం జరిగేట్టు చేయడం ఈపథకం ఉద్దేశము.

వ్యవసాయం విషయంలో ఇప్పటికంటే ఎక్కువగా గ్రామ పంచాయతీలకూ, సహకార సంఘాలకూ సహాయపడడానికి వీలుగా గ్రామసేవకుల ప్రస్తుత విధులలో అవసరమైన వాటిని తిగ్గించాలన్న సూచన ఈసందర్భంలో వచ్చిన సూచనలలో ప్రముఖంగదగిన వాటిలో మరొకటి. ఎన్నికల వ్యవహారం, జాతీయాదాయ సేకరణ వంటి పనులు గ్రామసేవకులకు ఒప్పగించరాదని కూడా సూచించారు.

ఆంధ్రలో 8 దంత చికిత్సా కేంద్రాలు

కేంద్రప్రభుత్వ సహాయం మంజూరు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19: 1959-60 సంవత్సరంలో, తొమ్మిది రాష్ట్రాలలో 29 దంత చికిత్సా కేంద్రాలను నెలకొల్పేందుకు కేంద్ర ఆరోగ్యశాఖ ఆర్థిక సహాయం మంజూరు చేసింది.

ఆ యా రాష్ట్రాలలో ఎర్పాటు కానున్న చికిత్సా కేంద్రాల సంఖ్యా వివరాలు: ఆంధ్రప్రదేశ్-8; బీహార్ 4; కేరళ-1; మధ్యప్రదేశ్-1; మద్రాస్-3; రాజస్థాన్-4; ఉత్తర ప్రదేశ్-2; పశ్చిమబెంగాల్-5; మైసూరు-1. ఈ కేంద్రాలను ఎక్కడెక్కడ నెలకొల్పాలో ఆ యారాష్ట్ర ప్రభుత్వాలే నిర్ణయిస్తాయి.

ఒక్కొక్క చికిత్సా కేంద్రానికి కావలసిన పెట్టుబడి ఖర్చులలో రూ 15 వేలు మించకుండా మాటికి 75 వంతులు ఇవ్వడానికి, నిర్వహణ ఖర్చులలో నెలకు సరి రు 6600 మించకుండా 50 వంతులు భరించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. చికిత్సా కేంద్రాలకు కావలసిన భవన వసతులను, ఇతర ఖర్చులను రాష్ట్రప్రభుత్వాలు చూచుకోవాలి.

దర్శి తాలూకాకు

గుంటూరుగ్రామాల మార్పు

హైదరాబాద్, సెప్టెంబరు 19: గుంటూరుజిల్లా, ఒంగోలు తాలూకాలనుండి నెల్లూరుజిల్లా దర్శి తాలూకా క్రిందకు మార్పిన, కృష్ణాపురం పెద ఉయ్యాలవాడ, చిన ఉయ్యాలవాడ గ్రామాలను పొదిలకనూరు ఫీర్కాలో చేర్చాలని ప్రభుత్వం ఆదేశించింది.

ప్రస్తుతం పెద్దాపురం విజన్‌క్రింద వున్న పీలాపురం పి తాలూకాను కొత్తపాడు డివిజన్‌కు చేర్చాలనికూడా ప్రభుత్వం ఆదేశించింది.

వృద్ధసేవకురాలి సాహసం

హైదరాబాదు, సెప్టెంబరు 19: యజమానురాలికి చెందిన రు 50 వేలు విలువగల నగలు దోపిడి దొంగతనం కాకుండా వీరోచితంగా పోరాడి ఆ దొంగను పోలీసుల స్వాధీనం కలిగిన ఒక 55 ఏండ్ల వృద్ధ సేవకురాలి సాహసగాథ ఒకటి తెలిసి వచ్చింది. ఈ సంఘటన జూబిలీ హిల్స్‌లో 18 తేదీన జరిగింది.

రషీద్ అనే పేరు గల ఒక వ్యక్తి (అగ్రామ వాస్తవ్యుడట) జూబిలీ హిల్స్‌లోని శ్రీమతి జ్యోతి హారక్ ఇంట్లోకి ఒక కిటికీగుండా ప్రవేశించి కొన్ని వస్త్రాలు, ఇతర వస్తువులు, సుమారు 75 వేలువగలవి దోచుకు వెళ్ళాడు. ఇంతలో అతనిదృష్టి ఒక ఉక్కు పెట్టెమీద పడింది. దాని తాళం చెవులు దానికే వ్రేలాడుతున్నాయట. అతను వెంటనే తెరచి చూశాడు. వజ్రాలతో పొదిగిన నగలు, బంగారు ఆభరణాలు ధగధగ మెరిశాయి. సరిగా ఇదే సమయానికి గదిలో ప్రవేశించిన ఆ వృద్ధ సేవకురాలు కేకలు వేసింది. వెంటనే అతను ఆమెను బాదాడు. ఊపిరాడకుండా గొంతు నొక్కడానికి ప్రయత్నించాడు. అయినా ఆమె శక్తి కొలదీ బిగ్గరగా అరచింది. ఇంతలో ఆ ఇంట్లో ఉన్న నౌకర్లు పలుగురూ వచ్చి రషీద్‌ను పట్టివేశారు.

అబ్బుల్లాపురంలో ఇద్దరి హత్య

హైదరాబాద్, సెప్టెంబరు 19: కర్నూలు జిల్లా, బనగానపల్లి తాలూకా అబ్బుల్లాపురం గ్రామంలో సెప్టెంబరు 16 వ తేదీన సుంకర కొండప్ప శాంతి కొండప్ప అనే ఇద్దరివాళ్ళు జరిగింది. వీరిశవాలు రెండూ కె. సర్ పమ్మ ఇంటిముందు పడివున్నాయి.

ఒక స్త్రీగూర్చిన తగాదాలవల్ల ఆరుగురు చేరి ఈ హత్యలు చేసినట్లు పోలీసులకు వచ్చిన ఫిర్యాదు ద్వారా తెలస్తోంది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రాజమండ్రి ఆర్టు కాలేజి

శతవార్షికోత్సవాలు

రాజమండ్రి, సెప్టెంబరు 18: రాజమండ్రి ఆర్టు కాలేజి శతవార్షికోత్సవాల నిర్వహణ సంఘం, ఆ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం ఉమ్మడి ఏర్పాటు ఈ నెల 7 వ తేదీ సాయంకాలం జరిగింది. కళాశాల అధ్యాపకులూ, విద్యార్థి సంఘాల కార్యకర్తలూ, ప్రతేకాహ్వానితులుగా సమావేశానికి వచ్చారు. పథకం అందరికీ కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షుడైన చిందు జరిగింది. పథకశాసన పరిషత్తు సభ్యుడు, శ్రీ ఎ. రామారావు అధ్యక్షతన వహించారు.

ఉత్సవాల నిర్వహణకు రు. 50,000 తక్కువకాకుండా విరాళంగా వసూలు చెయ్యాలని నిర్ణయించారు.

శ్రీ ఎ. నాగేశ్వరరావు దంపతులు రు. 1,000 విరాళం, శ్రీ వి. ఎల్. ఎన్. వెంకటరామయ్య పోదగలు రు. 1,000 విరాళం, శ్రీ పి. ఎస్. రావు రు. 500 విరాళం, శ్రీ బులుసు పాపయ్యశాస్త్రి రు. 500, శ్రీ ఎ. రామారావు రు. 100 విరాళం ప్రకటించారు. సమావేశానికి వచ్చిన అధ్యాపకులూ, విద్యార్థులూ, ఉత్సవాల నిర్వహణ సంఘం సభ్యులుగా చేరారు.

శతవార్షికోత్సవాల చిహ్నంగా కళాశాల ఆవరణలో గడియారం స్తంభాన్ని నిర్మించే సంకల్పం సంగతిని సమావేశంలో వివరించారు.

కుటీరపరిశ్రమలపై క్రొత్త పుస్తకం

నిరుద్యోగాలకు పరిశ్రమలు పూర్తి వివరములు అంగుళమువరకు మైనుడిపరుకులు ముంత్రి పరికరాలు లభించే ప్రదేశములు, తెలుపబడియున్నవి. వెల రు. 6 పోస్టేజి రు. 1. Cottage Industry, (A.P.P. 26) P. B. 1262, Delhi.

20 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాద్. (ఆంధ్రప్రదేశ్)

1960 జనవరి 1 వ తేదీ నుండి 1960 ఫిబ్రవరి 10 వ తేదీవరకు

వివిధ ప్రయోజనములు గల గొప్ప ప్రదర్శనము.

1000 స్టాల్సు కంటె ఎక్కువ గలవు.

ఆదాయం 80 లక్షలకు మించును.

ఇతర ఆకర్షణలకు తోడుగా, యాత్రికులు కనిపెట్టే వారికి చక్కని అవకాశము.

"ఉత్తమ సృష్టికి చక్కని బహుమతి"

వివరములకు: — అసిస్టెంట్ సెక్రటరీ.

డాక్టర్ డిగ్రీ పొందండి!

ఇంటిలో తీరికగా కూర్చొని వుండేవ్యక్తు, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజి ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

Indian Homeopathic College, (AM) Jullundur City.

హ్యూమ్ సెప్టిక్ ట్యాంక్



మరుగుదొడ్లను శుభ్రపరచుటకు వీలగును.

శాస్త్రీయమైన పరిపక్వత కొరకు నివిన భవనముల లోను, కాలనీల లోను సెప్టిక్ ట్యాంకులు విరివిగా వాడబడుచున్నవి. ఈ సెప్టిక్ ట్యాంకులలో జరిగే బాక్టీరియల్ యాక్షన్ ఆర్గానిక్ పదార్థములను ఘన, ద్రవ, వాయు పదార్థములుగా విభజించును. వాయువులు వెంట్ పైపు ద్వారా బయటికి పోవును. హానిచేయని ద్రవపదార్థం సింకింగ్ పిట్‌లోనికిగాని లేక తోటకు ఉపయోగపడేందుకుగాని అవుట్ లెట్ ద్వారా పోవును. చిన్నవైన ఘనపదార్థములు స్లడ్జ్ రూపంలో అట్టడుగున చేరి క్రమేణా తీసివేయబడును.

Phone: 262994
Grams: HUMPIPE

సైజు డయా.	కెపాసిటీ.	ధర (నికరం)
30 అం.	15 మంది వ్యక్తులకు	రు. 225/-
36 ,,	25 ,,	260/-
41 ,,	30 ,,	335/-
48 ,,	50 ,,	420/-

తయారుచేసి సప్లయిచేయువారు:

డి. ఇ. డియన్ హ్యూమ్ పైప్ కంపెనీ, లి.,

హెడ్డాఫీసు: కన్‌స్ట్రక్షన్ హౌస్, బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి-1

ఫోన్: 262994 తంతి: HUMEPIPE

ఇండియా, సిలోన్ నందంతట ఫ్యాక్టరీలు గలవు.

మద్రాసు బ్రాంచి: ఎడ్వర్డు ఎలియట్ రోడ్ మద్రాసు-4 ఫోన్ 71476.

ఆంధ్రప్రదేశ్ బ్రాంచి: పోస్టుబాక్సు నెం. 104. హైదరాబాద్ ఫోన్: 2288.

ఎక్కువ సొగసైన...

ఒత్తుగావచ్చిన పొడుగైన అందమైన కేశములు!

కాల్గేట్ పెర్‌ఫ్యూమ్డ్ కాస్టర్ హెయిర్ ఆయిల్‌ను రోజూ తలకు రుద్ది రాసుకోండి. అలా చేస్తే యౌవన కాంతితో దివ్యముగా తళతళ మెరుస్తున్న కేశములు ఒత్తుగా, పొడుగుగా మరియు అందముగా పెరుగుటను చూచుటకు మీరు ఆనందిస్తారు. అందరిప్రశంసలను పొందే టట్టుగా మీ కేశ సౌందర్యానికి వన్నె తెస్తుంది.

తల్లాసము కలిగించే సువాసన.....

ఇది మీ కుటుంబమువకు వచ్చుతుంది!

కాల్గేట్ పెర్‌ఫ్యూమ్డ్ కాస్టర్ హెయిర్ ఆయిల్

ఎకానమీ సైజు కొనుక్కొని మీ డబ్బు ఆదా చేసుకోండి!

దినదినానికీ, దినదినానికీ...

రెక్సోనా సబ్బు

మీ చర్మమునకు అతిసౌందర్యమునిచ్చును

రెక్సోనా తో మీ ముఖము కడుగుకొనే ప్రతి మాటా...మీ చర్మము అతిసున్నితమైనదిగాను, అతి మృదువుగాను, వుంచును! ఎందుచేతనగా రెక్సోనాలో కేడిల్ గంధం—మీ చర్మమును పోషించునట్టిన్ని, చర్మ సౌందర్యము గరిగించునట్టిన్ని సూచక ప్రత్యేక మిశ్రమము. రెక్సోనా పొక్కు మీగడ వంటి సురగను మీ చర్మములోకి లోతు రుద్ది స్నానము చేసి, అది, దినదినానికీ ఎంత అతి సౌందర్యమునగాతుండో చూడండి!

మీ సౌందర్యమునకోసం..... రెక్సోనా

అస్ట్రేలియాలో బ్రోనా ప్రొప్రయిటరీ లి., తయారు హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ ఇనిచే భారతదేశంలో తయారుచేయబడినది. JP 159-XEB

SISTA 8 HH 11

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S. Radha Krishna, at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. [illegible] Phone: Madras 2544 & 21747; Hyderabad 5703.